


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 98, పేజీలు - 08

మంగళవారం, జులై 6, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# ఆందోళనతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్



- తన పదవికి రాజీనామా చేసి, దేశం విడిచి వెళ్లిపోయిన ప్రధాని షేక్ హసీనా
- ఆదివారం జరిగిన హింసాత్మక ఘటనలో 100 మందికి పైగా మృతి
- ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు
- ఢాకాలోని ప్రధాని ప్యాలెస్ దిశగా దూసుకొచ్చిన వేలాది మంది నిరసనకారులు
- సురక్షిత ప్రాంతానికి తరలి వెళ్లిన షేక్ హసీనా
- హింసకు ముగింపు పలకాలని ఆర్మీ చీఫ్ జనరల్ వకీర్ విజ్ఞప్తి

**ఢాకా / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బంగ్లాదేశ్‌లో పరిస్థితి అల్లకల్లోలంగా మారింది. దేశవ్యాప్తంగా జనం ఆగ్రహం కట్టలు తెంచుకోవడంతో రోడ్లపైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ ఆందోళనల్లో 300 మందికిపైగా మృత్యువాత పడగా వందలాది మంది గాయాలతో ఆస్పత్రుల పాలయ్యారు. అయితే మొదట శాంతియుతంగా ప్రారంభమైన నిరసనలు ఆ తర్వాత మరింత ఉధృతమై చివరికి హింసాత్మకంగా మారడంతో ఏకంగా ప్రధాని పీఠమే కదిలిపోయింది. ప్రధాని రాజీనామా చేయాలన్న డిమాండ్ రోజురోజుకూ పెరిగి ఏకంగా

6లో

## అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి సైనిక పాలన విధించాం



బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ల వ్యతిరేక నిరసనలు తీవ్ర హింసాత్మకంగా మారిన నేపథ్యంలో, ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేశారు. ఆమె ఇప్పటికే ఢాకా నుంచి బయల్దేరి భారత్ చేరుకున్నారని, త్రిపురలోని అగర్తల సిటీలో ఆమె హెలికాప్టర్ ల్యాండైందని వార్తలు వస్తున్నాయి. మరోవైపు, బంగ్లాదేశ్ లో పాలనను సైన్యం తన అధీనంలోకి తీసుకుంది. దీనిపై బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్

6లో



## భారత్‌కు చేరుకున్న షేక్ హసీనా

బంగ్లాదేశ్ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా సోమవారం సాయంత్రం 5.30 గంటలకు భారత్‌కు చేరుకున్నారు. బంగ్లాదేశ్ లోని ప్రస్తుత పరిస్థితుల్లో పదవికి రాజీనామా చేసిన ఆమె సురక్షిత ప్రాంతానికి చేరుకోవాలని భావించారు. ఈ క్రమంలో సాయంత్రం భారత్‌కు వచ్చారు. ఇక్కడి నుంచి ఆమె

6లో

## నాగార్జునసాగర్ డ్యామ్ గేట్లు ఎత్తిన అధికారులు

**- వడివడిగా కృష్ణమ్మ పరుగులు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎగువన భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ డ్యామ్‌కు భారీగా వరద పోటెత్తిన క్రమంలో అధికారులు సోమవారం 6 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని

6లో

## హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

**- అమెరికాలో సీఎం రేవంత్ ఒప్పందం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఐటి రంగంలో ప్రపంచ స్థాయిలో పేరొందిన కంపెనీ కాగ్నిజెంట్ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకొచ్చింది. హైదరాబాద్ లో కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు సంస్థ సోమవారం నాడు ప్రకటించింది. దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు పని కల్పించేలా

6లో





## సింపుల్ అండ్ ఎఫెక్టివ్ గవర్నెన్స్ ఉండాలి

**- కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు**

- ప్రజావేదిక కూల్చివేతతో వైసీపీ విధ్వంసం మొదలైందన్న సీఎం
- గత ఐదేళ్లలో అన్ని రంగాలను వైసీపీ నేతలు దోచుకున్నారని ఆరోపణ
- ఈ సమావేశం చరిత్రను తిరగ రాయబోతోందన్న చంద్రబాబు
- అందరి పనితీరుపై మూడు నెలలకోసారి రివ్యూ

6లో



## గత ఐదేళ్ల పాలన గుణపాఠం

**- కలెక్టర్ల సమావేశంలో పవన్ కామెంట్స్**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** పాలన ఎలా ఉండాలో గతంలో ఏపీ పాఠాలు నేర్పేది అసలు పాలన ఎలా ఉండకూడదో గుణపాఠాలు నేర్పింది గత ఐదేళ్ల పాలన అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడిన ఆయన ప్రభుత్వం ఆలోచనలను అధికారులకు వివరించారు. ఐదేళ్లుగా చాలా అవమానాలు భరించి అనేక ఒత్తిళ్లు తట్టుకొని అధికారంలోకి వచ్చామన్నారు. ప్రజాసేవలపై ఎంతో కమిట్‌మెంట్ ఉన్నందునే అన్నీ దిగమింగి ఎన్నో అడ్డంకులు దాటుకొని



## స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

**- కీలక ప్రకటన చేసిన రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో ఓ వేదికపై మాట్లాడుతూ కీలక ప్రకటన చేశారు. తెలంగాణలో ఏర్పాటు కానున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఓ ప్రముఖ వ్యక్తి పేరును రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర పేరును రేవంత్ రెడ్డి ప్రకటించడం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆనంద్ మహీంద్రాను నియమించబోతున్నట్టు అమెరికాలో వెల్లడించారు. స్కిల్ వర్సిటీ ఛైర్మన్‌గా ఆయన రెండు లేదా మూడు రోజుల్లో బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని రేవంత్ తెలిపారు. తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే అసెంబ్లీ వేదికగా ప్రకటించి అదే రోజు

6లో

## తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవు

**- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా సీనియర్ నాయకుల బృందం సోమవారం చర్చలు జరిపింది. అటు రాజ్యాంగ నిపుణులతోనూ పార్టీ ప్రతినిధి బృందం సమావేశమై చర్చించింది. పార్టీ ఫిరాయింపుల విషయంలో మణిపూర్‌కు సంబంధించి ఎమ్మెల్యే సహా సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని రాజ్యాంగ నిపుణులు బీఆర్ఎస్ బృందానికి తెలిపారు. గతంలో మాదిరిగా పార్టీ మారే ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసే విషయంలో సుదీర్ఘ కాలం పాటు నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ నాన్చలేరని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో వేసిన పిటిషన్‌తో పాటు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపైన స్పీకర్‌కు చేసిన ఫిర్యాదు విషయాన్ని, వాటికి సంబంధించిన పత్రాలను న్యాయ నిపుణులకు బీఆర్ఎస్ నేతలు అందించారు. ఈ విషయంలో ప్రస్తుతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు సైతం ఎక్కువ కాలం వాయిదా వేసే అవకాశం లేదని

6లో

## పాల్వంచ కేటీపీఎస్‌లో 8 కూలింగ్ టవర్ల కూల్చివేత

**- 3 దశల్లో ప్రక్రియ సాగిందిలా**

**భద్రాద్రి కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలిసారిగా విద్యుత్‌ను అందించిన కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ప్లాంట్‌ను కూల్చివేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో కేటీపీఎస్ కు చెందిన 8 కూలింగ్ టవర్లను అధికారులు కూల్చివేశారు. కాలం చెల్లడంతో 2020 ఏప్రిల్ 11న

6లో



## కేసీఆర్‌కు కోర్టు నోటీసులు

**- హరీష్ రావు సహా మొత్తం 8 మందికి నోటీసులు**
**- సెప్టెంబర్ 5న జరపనున్న విచారణకు హాజరుకావాలని ఆదేశం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించగా బీఆర్ఎస్‌పై అధికార పార్టీ తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు విషయంలో ఏకంగా లక్ష కోట్ల అవినీతి జరిగిందని డిజైన్‌తో పాటు నిర్మాణం, నిర్వాహణల్లో లోపాల వల్లే మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ జరిగిందంటూ

6లో

## వ్యక్తిగత భద్రతపై హైకోర్టును ఆశ్రయించిన జగన్



**- ప్రాణహాని ఉందన్న మాజీ సీఎం**

**అమరావతి** తనకు వ్యక్తిగత భద్రత తగ్గించారంటూ వైసీపీ అధినేత జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనకు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి సెక్యూరిటీని కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా తన భద్రతను తొలగించిందని, తనను అంతమొందించే లక్ష్యంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని జగన్ తన పిటిషన్ లో ఆరోపించారు. తనకు ప్రాణహాని ఉన్న విషయాన్ని పరిశీలించకుండానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం తగదని పేర్కొన్నారు. అయితే, జగన్ కు భద్రత తగ్గించారన్న వాదనలను పోలీసు శాఖ, రాష్ట్ర ప్రభుత్వం కొట్టిపారేశాయి. నిబంధన మేరకే జగన్ కు భద్రత కేటాయించామని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ కొనసాగుతుందని తెలిపాయి. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు అదనంగా కల్పించే

6లో

## కేజ్రీవాల్‌కు కోర్టులో చుక్కెదురు

**- మరికొన్నిరోజులు తీహార్ జైలులోనే ఢిల్లీ సీఎం**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)**ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీకి ఊరట లభించడం లేదు. ఈ కేసులో ఇప్పటివరకు ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్ అరవింద్

6లో



# అమరావతి ఆర్5 జోన్

- అమరావతిలో ఆర్-5 జోన్ తీసుకువచ్చిన గత ప్రభుత్వం
- ఇతర ప్రాంతాల పేదలకు అమరావతిలో స్థలాల కేటాయింపు
- జిల్లా కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు
- ఆర్-5 జోన్ లబ్ధిదారులకు వారి సొంత ప్రాంతాల్లో స్థలాలు కేటాయించాలని ఆదేశం
- లబ్ధిదారులకు అమరావతిలో స్థలాలు కేటాయించలేమని స్పష్టీకరణ



అమరావతి (ప్రశ్న న్యూస్) రాజధాని అమరావతి ఆర్5 జోన్ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆర్5 జోన్ ఏర్పాటు చేసినప్పటి నుంచి దీనిపై వివాదం నెలకొంది. ఈ జోన్ విషయంలో పలువురు అమరావతి రైతులు కోర్టును కూడా ఆశ్రయించారు. అటువంటి వివాదాస్పద ఆర్5 జోన్‌కు సంబంధించి సోమవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంతో సమస్యకు పరిష్కారాన్ని చూపించినట్టు అయింది. ఆర్5 జోన్‌లో గత వైసీపీ ప్రభుత్వం విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు చెందిన వారికి ఇళ్ల స్థలాలను కేటాయించింది. వందలాది మంది ఇళ్ల పట్టాలను కూడా పంపిణీ చేసింది. దీనిపై అప్పట్లోనే రాజధాని రైతులు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించడంతో ప్రక్రియ మధ్యలోనే నిలిచిపోయింది. ఈ సమస్యకు పరిష్కారాన్ని చూపించేలా సీఎం చంద్రబాబు గుంటూరు, కృష్ణా జిల్లాలు కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆర్5 జోన్ సమస్యకు పరిష్కారం లభించినట్టు అయింది.

**- సొంత ప్రాంతాల్లో ఇళ్లు, ఇళ్ల స్థలాలు**

ఆర్-5 జోన్‌లో గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు చెందిన నిరుపేదలకు అప్పటి వైసీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలను కేటాయించింది. ఆయా ప్రాంతాల నుంచి రావడం లబ్ధిదారులకు కూడా ఇబ్బందిగా మారనుంది. ఈ నేపథ్యంలోనే కలెక్టర్ల సదస్సులో హౌసింగ్‌పై సమీక్ష సందర్భంగా ఆర్5 జోన్ గురించి చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం చంద్రబాబు నాయుడు ఈ జోన్‌లో ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులకు ఆయా ప్రాంతాల్లోనే స్థలాలు కేటాయించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో ఇబ్బందులు ఉంటే టిడ్కో ఇళ్లను తక్షణమే కేటాయించాలని స్పష్టం చేశారు. దీనిపై వీలైనంత వేగంగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించడంతోపాటు వివాదాస్పద జోన్-5 సమస్యకు పరిష్కారం లభించినట్టు అయింది. ఈ సమస్యకు పరిష్కారాన్ని సీఎం చంద్రబాబు నాయుడు చూపించడంతో రాజధాని మాస్టర్ ప్లాన్ సమస్యలకు చెక్ చెప్పినట్టు అయింది.

**- ఆర్-5 జోన్ అంటే ఏమిటి..?**

అమరావతిలోని ప్రాంతాలను 2019లో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం తొమ్మిది జోన్లుగా విభజించింది. ఈ మేరకు తొమ్మిది జోన్లుగా పేర్కొంటూ జీవో కూడా ఇచ్చారు. వీటిలో ఆర్-5 జోన్ కీలకం. ఈ ప్రాంతంలో 900 ఎకరాల స్థలం ఉంటుంది. ఇక్కడ పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలను ఏర్పాటు చేయాలని భావించారు. తద్వారా రాజధాని ప్రాంతానికి ఆదాయాన్ని వచ్చేలా చేయాలని భావించారు. అయితే, జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం ఈ జోన్‌పై కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఆర్-5 జోన్‌లో ఎవరైనా నివసించేందుకు అనుగుణంగా నోటిఫై చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. అందుకు అనుగుణంగానే ఇక్కడ విజయవాడ, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు నిర్ణయించింది. సుమారు పది లక్షల మందికి సెంటున్నర చొప్పున స్థలాలను ఇవ్వాలని జగన్ నిర్ణయించారు. వీరిలో మూడు లక్షల మందికి పట్టాలు పంపిణీ కూడా అయిపోయింది. స్థలాల హద్దులు కూడా కేటాయించారు. దీనిపై రాజధాని రైతులు న్యాయ పోరాటాన్ని చేస్తున్నారు. ఈ జోన్‌లో ఇళ్లను కేటాయించేందుకు సుప్రీంకోర్టు కూడా గ్రీన్ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు.

## పంచాయతి కార్యదర్శిని సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలం పుట్టపాక గ్రామ పంచాయతీకి నూతంగా వచ్చిన పంచాయతి కార్యదర్శి డేగ సరితను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించినారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతి లో నెలకొన్న సమస్యలను పరిష్కరించటం లో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని కోరారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ గ్రామా శాఖ అధ్యక్షుడు చాట్లపల్లి సంతోష్, సవాయి గణేష్, ఎడ్ల శ్రావణ్, ఇసంపల్లి చంద్రమూర్తి, కన్నూరి రాజబాపు, ఇల్లుటం వెంకటేష్, శీలం ప్రభాకర్, కొత్త రాయమల్లు, మిట్ట రాజు, మిట్ట నరేష్, మిట్ట సురేష్, కన్నూరి సదానందం, పసుల ప్రసాద్, కన్నూరి రామచందర్, కన్నూరి జగదీశ్, కన్నూరి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి రామగిరి సేవాసమితి ఆర్థిక సాయం.



మంథని (ప్రశ్న న్యూస్) రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో కదారి మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడని వారి కుటుంబ సభ్యులు మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డికి తెలియజేయడంతో వెంటనే రామగిరి సేవా సమితి సభ్యుల సహకారంతో అనారోగ్యంతో బాధపడుతున్న కదారి మల్లయ్య కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం రామగిరి సేవా సమితి సభ్యులు గంట వెంకట్ రమణారెడ్డి మామిడి హరీష్ కొయ్యడ పరుశురాం పొట్టాల అంజి రాజు అప్పల కుమార్ రొద్ద వైకుంఠం కొప్పుల సునీల్ కొప్పుల సంతోష్ బోనాల వెంకటస్వామి కోలేటి శేఖర్ వారి సహకారంతో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వేము కనుకయ్య మెట్టు ప్రభాకర్ ఆర్ల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు

## రెండు లక్షల యాబై వేల ఎల్ వో సి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు.





మంథని ( ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర ఐటి %ఒ%పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం మంథని మండల%శీ%లోని మంథని పట్టణానికి చెందిన ఫర్వనాజ్ కి మంజూరు చేసి ఇప్పించారు ఆమెకు క్యాన్సర్ కి సంబంధించిన ఎల్ వో సి నీ నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి రెండు లక్షల 50 వేలు ఎల్ వో సి మంజూరు చేయించి ఆస్పత్రి సహాయకుల వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. శ్రీధర్ బాబు కి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కరాటే విద్యార్థులను అభినందించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్



మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి, జాతీయ కరాటే పోటీలలో విజయం సాధించిన మన జిల్లా కరాటే విద్యార్థులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కలిసి అభినందించారు. ఆదివారం నాడు కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జాతీయ కరాటే పోటీలలో పెద్దపల్లిలోని స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు పాల్గొని బహుమతులు గెలుపొందారు. కటా విభాగంలో యశ్వంత్ మొదటి బహుమతి, ద్వితీయ బహుమతులు అభిరామ్, అగ్రివన్, అద్విక్ మెడల్స్ పొందారు వీరిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ లక్ష్మీనరసయ్య విద్యార్థులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చెప్పుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు జిల్లా ప్రజలకు సూచించారు

- 226 ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలి కానీ ఇతరుల మీద ఆధారపడరాదని సూచించారు. వివిధ ప్రజలు పెట్టుకున్న అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు-30, ధరణి భూ సమస్యలు-50,, పింఛన్ల కొరకు-45, రుణమాఫీ-40, ఉపాధి కోసం 05 ఇతర సమస్యలు-56 ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తుల సమర్పించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సెల్ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో సోమవారం నాడు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్యం నిర్వహణ పచ్చదనం పెంపు లక్ష్యంతో ప్రభుత్వం ఆగస్టు 5 నుండి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అశోక్ గౌడ్ తెలిపారు , సీజన్ వ్యాధుల నియంత్రణకు వారం రోజులు లో రెండు రోజులు డ్రై డ్రేగా పాటించాలన్నారు, ఇంట్లోని పాత టైర్లు కొబ్బరి చిప్పలు ప్లాస్టిక్ వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని ఇల్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రెడ్డి పల్లి గ్రామ ప్రజలకు రెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్, సూచించారు తదుపరి రెడ్డిపల్లి గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉండడంతో రెడ్డిపల్లి గ్రామ ప్రజలు అశోక్ గౌడ్ ని సంప్రదించి వెంటనే గ్రామంలో ఉన్న నీటి సమస్య తీర్చడానికి తన వంతు సొంత డబ్బులతో సింగిల్ ఫేస్ స్టార్టర్ డబ్బా ను అందించి నీటి సమస్యను తీర్చాడు మరియు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన వంతున వాష్ రూమ్స్ వాటర్ సమస్యను తీర్చిన మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ తదుపరి గ్రామ ప్రజలు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు అశోక్ గౌడ్ అభినందించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్ గౌడ్, మహేష్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, చంద్రశేఖర్ నాయి, వినోద్, ఆశ వర్కర్లు ఏఎన్ఎం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ శివలీలకు ఓరుగల్లు రాణి రుద్రమదేవి పురస్కారం

**విశిష్ట సేవల న్యూ కంబాల శివలీల ఫౌండేషన్**




నల్గొండ ( ప్రశ్న న్యూస్) నల్లగొండ జిల్లా కనగల్లు మండలం న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ చేస్తున్న సేవలకు గాను డాక్టరేట్ శివలీల చేస్తున్న సేవలకు గుర్తింపుగా వరంగల్ లో జరిగిన ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో ఓరుగల్లు లెజెండ్ వరంగల్ రాణి రుద్రమదేవి పురస్కారానికి



నల్గొండ ప్రాంత వాసి న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ డాక్టరేట్ కంబాల శివలీలకు అవార్డును ప్రముఖులచే అందజేశామని కన్నతల్లి ఫౌండేషన్ డాక్టర్ కొండ కింది రాజన్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక భారత సమాజ సేవకురాలిగా చేస్తున్న నా సేవలకు గుర్తింపుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ అవార్డు,డాక్టర్ ఏపీ అబ్దుల్ కలాం అవార్డు,ఉత్తమ మహిళ,ఉత్తమ శ్రీ స్వామి వివేకానంద ఆదర్శ మహిళ, కళాకార్ సేవ రత్న,సామాజిక సేవ రత్న,మదర్ థెరిస్సా అవార్డు,పుడమి రత్న ఉత్తమ డాక్టర్, ఉత్తమ డాక్టర్ సరోజినీ నాయుడు అవార్డు, తెలంగాణ సేవా రత్న అవార్డు,వైద్యో నారాయణో హరి అవార్డు,వైద్యరత్న అవార్డు, సంఘమిత్ర సేవా అవార్డు, ఇందిరా గాంధీ అవార్డు, డాక్టరేట్ ఐకాన్ అవార్డు,మహానంది అవార్డు, పద్మ ప్రతిభ అవార్డు,జగజ్జీవన్ రావు అవార్డు,సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు,మోక్ష గ్లోబల్ అవార్డ్, కాకతీయ మహానంది ఇంకా చాలా అవార్డులు అందుకోవడం జరిగిందని తెలిపారు. ఈ అవార్డులను చూసిన తెలుసుకొన్న అథిధులు అభినందనలు తెలపడం అమితానందాన్ని ఇవ్వడమే కాకుండా ప్రముఖుల సమక్షంలో వరంగల్ లో ఓరుగల్లు లెజెండ్ రాణి రుద్రమదేవి పురస్కారం అందుకోవడం నాలో ఇంకా అలుపులేని స్ఫూర్తిని నింపుతూ మరికొంత కార్యక్రమాలకు ఆజ్యం పోసుకుంటున్నదని న్యూ కంబాల శివ లీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టరేట్ శివలీల అన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన జిల్లా విద్యాధికారి, రాధా కిషన్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో పాఠశాలను పరిశీలించి జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మరియు మండల విద్యాధికారి నీలకంఠం మరియు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులుమొదటి తరగతి లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన జిల్లా విద్యాధికారి మరియు మండల విద్యాధికారి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తో విద్యార్థులను చక్కటి ప్రదర్శన కనబరిచినటువంటి ఉపాధ్యాయురాలు మరియు విద్యార్థులను ప్రశంసించారు ఉపాధ్యాయులందరూ విద్యార్థులందరికీ అర్థమయ్యే విధంగా టి ఎల్ ఎం ద్వారా బోధించాలని సూచించారు మరియు పాఠశాల పరిసరాలను పరిశీలించి ప్రధానోపాధ్యాయులు సూచనలు చేయడం జరిగింది. కావున విద్యార్థులకు కనీసం అన్ని తరగతులలో కనీసం సామర్థ్యాలు వచ్చే దిశగా ఉపాధ్యాయులు బోధించాలని అందరూ బాగానే కాంప్లెక్స్ లో విద్యార్థులు ఏ విధంగా బోధించాలని అంశంపై 31 తేదీలలో ప్రాథమిక స్థాయిలో 3 5 తేదీలలో ఉన్నత స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది కావున విద్యార్థు లలో సమాచార కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## పూజిత ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గంట శరత్ చౌదరి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని పూజిత ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా గంట శరత్ చౌదరి ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులు గంట శరత్ చౌదరి, ప్యానల్‌లో 9 మంది అభ్యర్థులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గంట శరత్ చౌదరి మాట్లాడుతూ కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కాలనీ అభివృద్ధికి అసోసియేషన్ తరపున కృషి చేస్తానని అన్నారు. అనంతరం సభ్యులు గంట శరత్ చౌదరిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్ల పై తిరిగే పశువుల పై చర్యలేవి.





మంథని ( ప్రశ్న న్యూస్) మంథని ప్రధాన రహదారులే పశువులకు రక్షణ పాకల వలె అటు మంథని టూ గోదావరిఖని ప్రధాన రహదారి ఇటు మంథని టూ పెద్దపల్లి ప్రధాన రహదారులపై పశువులు పరుగులు పెడుతున్నాయి పశువులు ఒక పక్క కుక్కలు మరొక పక్క ప్రధాన రహదారుల్లో వాహదారుల వెంటే పరుగెడుతున్నాయి. రాత్రి సమయంలో దారి వెంట నడవాలంటే పాదాచారులు జంకుతున్నారు కుక్కలు ఎక్కడ పీక్కు తింటాయోలి నన్న భయంతో ప్రాణాలు అర చేతిలో పట్టుకొని ప్రధాన రహదారులుదాటుతూ ఇళ్లకు చేరుతున్నారు. గత రెండు రోజుల క్రితం ఒక అవగాహన కార్యక్రమంలో మంథని రోడ్లపై తిరిగే పశువుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిపై చర్యలు తీసుకుంటాం అని అధికారులు సమాచారం ఇచ్చినప్పటికిని గోవుల యజమానులు మాత్రం చలనం లేనట్లుగా ఉంటున్నారు ఏది ఏమైనప్పటికీ సంబంధిత అధికారులు స్పందించి పశువులు, కుక్కల వలన రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనదారులు, ప్రయాణికులకు వ్యాపారం చేసుకుంటున్నా వ్యాపారస్తులకు పశువుల వలన గాని కుక్కల వలన ఎలాంటిలి ప్రమాదాలు జరగకుండా పశువుల పైన చర్యలుతీసుకోవాలని మంథని ప్రజలు కోరుతున్నారు.

## గద్వాల్ ఎమ్మెల్యేని కలిసిన మున్సిపాలిటీ కమీషనర్



గద్వాల(ప్రశ్న న్యూస్) జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవలే గద్వాల మున్సిపల్ నూతన కమిషనర్ దశరథం బాధ్యత స్వీకరించి సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి ,నాగిరెడ్డి ,నరహరి శ్రీనివాసులు, సాయి శ్యామ్ రెడ్డి, రామకృష్ణ శెట్టి, దౌలు, రిజ్వాన్, కృష్ణ, సుధాకర్, బంగి సుదర్శన్, నాయకులు మోబిన్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్పల్లి మండల కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం

### - ప్రత్యేక అధికారి ఎంపీడీవో బాలకృష్ణ



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రత్యేక అధికారి బాలకృష్ణ దర్పల్లీ మండలం కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి స్వచ్ఛదనం పచ్చదనం అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ధర్పల్లి ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని. ఈ కార్యక్రమంలో భాగంగా తేదీ 5 నుండి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ముఖ్యంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పచ్చదనాన్ని పెంచడానికి ప్రభుత్వ ,ఇతర కార్యాలయాల పరిసరాలలో శుభ్రత పరిశుభ్రత నిర్వహించి ప్రతి ఇంటింటికి చెత్తను సేకరణ చేసి పరిశుభ్రత కార్యక్రమం తో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆరోగ్య సిబ్బంది ఇచ్చిన సూచనలను అందరూ పాటించలి అని సూచించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, బిజెపి మండల అధ్యక్షుడు లోలమ్ గంగా రెడ్డి ,ప్రత్యేక అధికారి బాలకృష్ణ, పంచాయతీ సెక్రటరీ సైఫుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సురేందర్ గౌడ్, హెల్త్ సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు లు తదితరులు పాల్గొన్నారు.

## జమ్ములమ్మ పరశురామస్వామి విగ్రహ ప్రతిష్ట కు విరాళం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



గద్వాల (ప్రశ్నన్యూస్) మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో జరిగే శ్రీ జములమ్మ పరుశరామస్వామి విగ్రహా ప్రతిష్టకు జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు గ్రామస్తులకు ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంగడి బసవరాజ్,తిరుమలేష్, కురువ చిన్న అమీన్, ఓది నారాయణ,కురువ హుస్సేన్, కురువ చిన్న శేషన్న, రహీం,కామేష్, గ్రామస్తులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు తల్లి పాలే శ్రీరామరక్ష



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహిచిన అంగన్వాడీ టీచర్లు, ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వర్ణలత పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలు అనారోగ్య పాలవుతున్నారు అంటే తల్లిపాలను బుర్రుపాలెం పట్టించలేదని అలా జరిగిందని ఆరు నెలల వరకు తల్లి పాలు పట్టిస్తే శక్తివంతంగా తయారవుతారని ఎలాంటి రోగాలు రాకుండా కాపాడుతాయి ఆ తల్లిపాలు అని వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వర్ణలత, అంగన్వాడి సూపర్వైజర్ సరిత, మమత, సుభద్ర, సుశీల, గోదావరి, విజయ, రాణి నర్మదా దుర్గ సునీత, శారద, లక్ష్మి నర్సు తదితరులు పాల్గొన్నారు.

## ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమం



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ ఆదేశాలనుసారం పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను ,చెత్తను తొలగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్ సంతోష్



గద్వాల (ప్రశ్నన్యూస్)అంగన్వాడి భవనాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు అంగన్వాడి భవనాల్లో పనుల పురోగతి పై సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మండల్లాలో ఎంపిక చేసిన అంగన్వాడి భవనాలకు కలరింగ్ తో పాటు ఆకర్షణీయమైన పెయింటింగ్ పనులను త్వరితగతన పూర్తి చేసి అందంగా తీర్చిదిద్దాలనన్నారు. మండలాల వారీగా అంగన్వాడి భవనాలలో పనులు ఎన్ని పూర్తి అయ్యాయి, ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సెంటర్ లో త్రాగు నీటితో పాటు మరుగుదొడ్డి పనులను పూర్తి చేయాలనీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీధర్, పంచాయతీ రాజ్ ఈ.ఈ విజయ్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఫిర్యాదు పై బాధితులకు న్యాయం - జిల్లా అదనపు ఎస్పీ



గద్వాల(ప్రశ్న న్యూస్) పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రతి ఫిర్యాదు పై ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా చర్యలు తిసుకొని బాధితులకు న్యాయం చెయ్యాలని జోగులాంబ గద్వాల్ జిల్లా అదనపు ఎస్పీ కె. గుణ శేఖర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాదితుల నుండి 12 ఫిర్యాదులను అదనపు ఎస్పీ స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన పిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదుల పై వెంటనే చర్యలు చేపట్టాలని,విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోని, నివేదికను అందజేయాలని అదనపు ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

## శిథిలావస్థకు చేరుకున్న రాజోలి పశు వైద్యశాల

**ప్రజల ప్రాణాలు పోతే ఎవరిది బాధ్యత**

**ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా**



రాజోలి(ప్రశ్న న్యూస్) మండల కేంద్రమైన రాజోలిలోని గ్రామీణ పశువైద్యశాల శిథిలావస్థకు చేరినా కూడా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని రాజోలి పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1993 సంవత్సరంలో తుంగభద్ర వరద ముంపు బాధితుల పునర్నిర్మాణ నిధులతో నిర్మించారు.ప్రస్తుతం ఆ పశు వైద్యశాల అద్వాన స్థితిలో శిథిలావస్థకు చేరుకుంది.ప్రస్తుతం పశు వైద్యశాల భవనం విద్య ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో ఉంది. పెద్ద పెద్ద వర్షాలకు వర్షపు నీరు ఆసుపత్రిలోకి రావడమే కాకుండా పశువైద్యశాల మిద్దె నుంచి పెచ్చులు ఊడి పడే అవకాశం కూడా ఉందని ప్రజలు భయపడుతున్నారు. పశు వైద్యశాలలో డ్యూటీ చేయాలంటే కూడా వైద్యులు సైతం భయపడుతున్నారు.

శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాలా చుట్టూ ముండ్ల పొదలు ఉండటం వల్ల పాములు వచ్చే అవకాశం కూడా లేకపోలేదు. రాజోలి మేజర్ గ్రామపంచాయతీ మండల కేంద్రం అయినప్పటికీ కూడా పశువైద్యశాల శిథిలావస్థలో ఉండడం దురదృష్టమని స్థానిక పాడి రైతులు అంటున్నారు. మండల కేంద్రమైన రాజోలిలోని ప్రజలు ప్రజాప్రతినిధులపై ఉన్నత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో పొరపాటున వైద్య సిబ్బంది ప్రజలు ఉన్నప్పుడు ఆ భవనం కూలితే వారి ప్రాణాలు పోతే బాధ్యత ఎవరిది అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి నూతన పశువైద్యశాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## తల్లిపాల వారోత్సవాలులో పాల్గొన్న కలెక్టర్



జగిత్యాల(ప్రశ్న న్యూస్) మేడిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలులో పాల్గొని పలువురు పిల్లలకు అన్నప్రసాదం చేశారు. ఇట్టి కార్యక్రమములో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఒక తల్లి తన బిడ్డకు ఇవ్వగల మొట్ట మొదటి కానుక తల్లి పాలు, తల్లి పాలు పిల్లల ఆరోగ్యానికి చాలా అవసరం. ఇది మంచి పోషణను అందిస్తూ, రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.శిశువుకు మొదటి ఆరు నెలల పాటు తల్లి పాలు ఇవ్వడం శక్తివంతమైన శరీరం, బలమైన మానసిక స్థైర్యానికి దోహదపడుతుంది అని తెలిపినారు. తల్లి పాల విశిష్టత గురించి ప్రతి అంగన్ వాడి టీచర్ తల్లి దండ్రులకు తెలియజేయాలని ఆదేశించారు.

## ఘనంగా స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం




గద్వాల (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు చర్ల గార్లపాడు గ్రామ పంచాయతీ సెక్రటరీ కృష్ణ అన్నారు ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రంగా ఉంచాలని చెత్త చెదారం ఉన్న ప్రదేశాలను శుభ్రం చేయాలని గల్లీలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోతీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా కో కన్వీనర్ నీల నరసింహులు మడగడ్డ నరసింహులు మల్లికార్జున్ గౌడ్ అంగన్వాడి టీచర్ ఆశా వర్కర్ అన్నారు

## మున్సిపల్ చైర్మన్ ను కలిసిన
## నూతన మున్సిపల్ కమిషనర్



గద్వాల (ప్రశ్న న్యూస్)జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చిన దశరథం సోమవారం గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిశారుఈ సందర్బంగా చైర్మన్ కేశవ్ నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ గద్వాల పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీను కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కోటేష్ నాగులుయాదవ్ క్రాంతి కమ్మరిరాము వడ్డేకృష్ణ గాంధీ తదితరులు ఉన్నారు

## ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛదనం-పచ్చదనం
## యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి
### జ్యోతి నగర్ లో అవగాహనా ర్యాలీ




పటాన్ చెరు (ప్రశ్నన్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు బొల్లారం మున్సిపల్ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి తెలిపారు.సోమవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్ లో మున్సిపల్ వార్డు అధికారులు,ఆశా వర్కర్లు,స్థానికులతో కలిసి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు బహిరంగ ప్రదేశాల్లో,ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయవద్దని ప్రజలకు సూచించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ దుర్గాప్రసాద్,మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు,వైద్య ఆరోగ్య సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం
# ప్రారంభించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల(ప్రశ్న న్యూస్)ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం స్వచ్ఛంగా,పచ్చగా ఉండాలని కలెక్టర్ బి , సత్య ప్రసాద్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్ఛదనం, స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు లక్ష్మీపూర్ లో కార్యక్రమాన్ని చేపట్టగా, కలెక్టర్ బి, సత్య ప్రసాద్ హాజరయ్యారు. అనంతరం లక్ష్మీపూర్ నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం దాకా చేపట్టిన ర్యాలీ లో పాల్గొన్న కలెక్టర్, డీపీఓ రఘు వరుణ్, మహిళా సంఘాల బాధ్యులు, విద్యార్థులు పాల్గొని, నినాదాలు చేశారు.స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం క్రింద ఆగస్టు 5 నుంచి 9 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను జిల్లా పంచాయతీ అధికారి రఘు వరుణ్ వివరించారు. పలువురు రైతులకు సేంద్రియ ఎరువుల పంపిణీ చేశారు.అనంతరం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు.పారిశుద్ధ్య నిర్వహణ పచ్ఛధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాలని అలాగే విది కుక్కలు పట్లా జాగ్రత్తగా ఉండాలని . మిగిలిన ఆహారం తడి చెత్తను వేరువేరుగా చేసి ట్రాక్టర్ లోని వెయ్యాలని వీధిలో గాని డ్రైనేజీ గాని పడేయరాదని కోతుల బెడద నుండి కూడా పరిశుభ్రంగా ఉండడం వల్ల తగ్గించవచ్చు అని సూచించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుతామో అదే విధంగా మన గ్రామాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



## విద్యార్థులు, యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు
# దూరంగా ఉండాలి





సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) డ్రగ్స్, మత్తు పదార్థాలను నిర్మూలించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని గోపాల పురం ఏసిపి పి సుబ్బయ్య తెలిపారు. డ్రగ్స్ ను నిర్మూలిద్దాం - సమాజాన్ని మేలుకొలుపుదాం అనే అంశంపై ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో అడ్డగుట్ట లోని శిరిడి సాయిబాబా హై స్కూల్ లో డ్రగ్స్ పై అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషను కార్యక్రమానికి గోపాలపురం ఏసిపి శ్రీ పి సుబ్బయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఒకప్పుడు దేశ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించిన యువత ఇప్పుడు డ్రగ్స్, మత్తు పదార్థాల మత్తులో ఊగిసలాడుతూ జీవితాన్స్ఫూర్తిని నిర్వీర్యం చేసుకుంటున్నారని అన్నారు. అటువంటి చెడు వ్యసనాలకు లోను కావద్దని సూచించారు.

మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. మత్తు పదార్థాలు అమ్మకం లేదా వినియోగించడం నేరం ఇట్లాంటివి జరిగితే జైలు జీవితంతో పాటు జరిమానా కూడా విధించడం జరుగుతుందని వివరించారు. డ్రగ్స్ ఏ రూపంలో సరఫరా జరుగుతున్నాయి, వాటిని వాడడం వలన బాధితులు, వారి కుటుంబ సభ్యులు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నారనే విషయాలను తెలియచేస్తూ ప్రదర్శనను ఏర్పాటు చేసిన ప్రజానాట్య మండలి ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ శ్రీధర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి పి కళ్యాణ్, ప్రజానాట్యమండలి నగర నాయకులు ఎం గోపాల్ , ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి నాగటి మారన్న, పి సునీత, స్కూలు హెచ్ఎం వైష్ణవి తుకారాంగేట్ ఎస్.ఐ మాన్ సింగ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ,ఆర్డీవోను మర్యాద పూర్వకంగా కలిసిన
# ఓజిలి మండలం నూతన తాసిల్దార్ ఏ పద్మావతి





ఓజిలి ( ప్రశ్న న్యూస్) సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల "విజయశ్రీ" నీ సులూరుపేట ఆర్డిఓ"చంద్రముని" ఎమ్మెల్యే నివాసంలో, ఆర్డీవో కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా ఓజిలి మండలం నూతన తాసిల్దార్ ఏ పద్మావతి కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు,తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, మానమల తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు నూతన తాసిల్దార్ ఏ పద్మావతి కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు.

# పటాన్ చెరులో ఘనంగా భోల్ భం కార్యక్రమం

పటాన్ చెరు (ప్రశ్నన్యూస్) ఉత్తర భారత దేశంలో ముఖ్యంగా బీహార్ రాష్ట్రంలో శ్రావణమాసంలో అతి పవిత్రంగా నిర్వహించే శివ భక్తుల భోల్ భం ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎంకేవై యువసేన సభ్యులు పటాన్ చెరులో ఘనంగా నిర్వహించారు.

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో శివ భక్తులు పవిత్ర గంగా జలాన్ని కావడిపై మోసుకుంటూ స్థానికంగా ఉండే శివాలయంలో గంగా జలాన్ని శివుడికి అభిషేకం చేసి మొక్కులు చెల్లిస్తారని నిర్వాహకులు తెలిపారు.ఇలా కావడిలో గంగా జలాన్ని మోసుకొని వెళ్లే శివ భక్తులకు ప్రతి ఊర్లో ఘన స్వాగతం పలుకుతూ శివ నామ స్మరణతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.



# వరద, మురుగు నీటి సమస్యను పరిష్కరించండి

**-బిజెపి నాయకులు ఆకుల సతీష్**




కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసీ పరిధిలో నెలకొన్న వరద నీరు, మురికి నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ నాయకులు ఆకుల సతీష్ జంట సర్కిళ్ల డిసిలకు ఒక లేఖను అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి పరిధిలో 6 ఎస్టీపీ పనులకు రూ. 348 కోట్లతో, ఫాక్స్ సాగర్ నాలుగు నాళాలపై ఎస్ఎన్డీపీ పనులకు రూ. 95 కోట్లతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే వివేకనంద్‌లు మూడేళ్ల క్రితం కుత్బుల్లాపూర్ అభివృద్ధిలో భారీ పనులకు శంకుస్థాపన అంటూ ఆర్భాటం చేశారని, ఇప్పటికీ కేవలం 25 శాతం పనులు కూడా పూర్తి కాలేదని విమర్శించారు. కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి పరిధిలో 6 ఎస్టీపీలు, 93 ఎంఎల్డీ సామర్థ్యంతో రూ. 348 కోట్ల వ్యయంతో నిర్మాణానికి ఫాక్స్ సాగర్ వద్ద ఎస్టీపీ, 14 ఎంఎల్డీ రూ. 55 కోట్లు ఖర్చు, వెన్నెలగడ్డ చెరువు 5 ఎంఎల్డీ రూ. 23 కోట్ల ఖర్చు, గాయత్రి నగర్ 5 ఎంఎల్డీ రూ. 23 కోట్లు, పరికిచెరువు 28 ఎంఎల్డీ రూ. 96 కోట్లు, శివానగర్ 14 ఎంఎల్డీ రూ. 52 కోట్లు ఖర్చుతో పనులకు శంకుస్థాపనలు చేసి రెండు సంవత్సరాలు గడిచిపోయాయన్నారు. ప్రగతినగర్ అంబిర్ చెరువు నందు పనులు ప్రారంభ దశలోనే ఉన్నా మిగిలిన మూడు ప్రారంభించలేదని, ఈ నెలలోనే వెన్నెల గడ్డ చెరువు వద్ద ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రారంభించబోయే తరుణంలో మిగిలిన నాలుగు ఎస్టీపీ పనులు ఎందుకు ప్రారంభించలేదని, పనులు ప్రారంభమైన ఎందుకు పూర్తి చేయలేదని, నిధుల కేటాయింపులు, పనులు ఎప్పుడు ప్రారంభించి పూర్తి చేస్తారనే విషయాలపై పూర్తి సమీక్ష చేసి, పనుల నిర్లక్ష్యానికి కారకులైన అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకుని మిగిలిన ఎస్టీపీ పనులు తక్షణమే పూర్తి చేసి కుత్బుల్లాపూర్ ప్రజలకు చెరువుల్లో, కాలువల్లో మురికినీటి, వరదనీటి సమస్యను పరిష్కరించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. అదేవిధంగా రెండు సంవత్సరాల క్రితం రూ. 95 కోట్లతో ఫాక్స్ సాగర్ నాలుగు నాళాల ఎస్ఎన్డీపీ పనులు ప్రారంభించినా 70 శాతం మాత్రమే పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులు కూడా తక్షణమే పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సూరారం లింగం చెరువు నుండి గాజులరామారం పరికి చెరువు వరకు దాదాపు మూడు కిలోమీటర్ల (రూ. 120 కోట్ల అంచనా)మేర పనులకు ప్రతిపాదనలు తయారుచేసి, తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించి పూర్తి చేసి వర్షాకాలంలో ప్రజలు ప్రతి సంవత్సరం ఎదుర్కొనే వరద నీటి సమస్యను పరిష్కరించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జయశంకర్ గౌడ్, సీనియర్ నాయకులు అరుణ్ కుమార్, కృష్ణ, ఎల్ల స్వామి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం హై స్కూల్ పేరెంట్ టీచర్ మీటింగ్



పోలవరం (ప్రశ్న న్యూస్ )పోలవరం హై స్కూల్ వద్ద పెరెంట్ టీచర్ మీటింగ్ కు హాజరు అయ్యి, టీనేజ్ ఆడ పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పోక్స్ కేసు పర్యవసానాలు చైల్డ్ మ్యారాజ్ లను అరికట్టే విషయంపై పిల్లల బాధ్యత, పిల్లల మానసిక వికాసం కొరకు పెద్దలు తీసుకోవలసిన చర్యలువంటి వాటిపై అవగాహన కల్పించడం జరిగింది..

# ఏడుచర్లపల్లి లో కంటైనర్ ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క



వాజేడు (ప్రశ్న న్యూస్ ) మారుమూల అటవీ గ్రామాల్లో నివసిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో భవన నిర్మాణం అయితే ఆలస్యం అవుతుందని తక్షణం వైద్య సేవలు అందుబాటులో తేవాలని మంచి సంకల్పంతో ఏడుచర్లపల్లి గ్రామంలో కంటైనర్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్రమంత్రి సీతక్క తెలిపారు. సోమవారం వాజేడు మండలం ఏడుచర్లపల్లి గ్రామంలో కంటైనర్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించారు. మారుమూల గ్రామాల్లో అనారోగ్యం పాలైతే ,దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే అవకాశం ఇబ్బందికరంగా ఉన్నదని, కంటైనర్ వైద్యశాల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ వైద్యులు వారానికి రెండు రోజులు పాటు కంటైనర్ వైద్యశాలలో విధులు నిర్వహించాలని, అలాగే ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కంటైనర్ అదనపు ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క) , భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మారుమూల ప్రాంత ప్రజలు వైద్య సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారని ,ఏ చిన్న ఆ నారోగ్య సమస్య వచ్చినా చాలా దూరం ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఉంద ని అన్నారు. వాజేడు మండలంలో అదనపు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తే ఆదివాసి బిడ్డలకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ ఎస్ , జిల్లా ఎస్పీ శబరీష్ ఐపిఎస్ , ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా , అదనపు జిల్లా కలెక్టర్ డా. శ్రీజ , డి.ఎం. హెచ్.ఓ డాక్టర్ అప్పయ్య, ములుగు జిల్లా పరిషత్ అధ్యక్షులు బడే నాగజ్యోతి , జడ్పీ టిసి పాయం. రమణ , వాజేడుకాంగ్రెస్ మండల ఇన్చార్జి దంతలూరు విశ్వనాధ్ ప్రసాద్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మండల కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద సంఖ్యలో చుట్టుపక్కల గ్రామాలు కు చెందిన ప్రజలు హాజరై వివిద సమస్యలతో కూడిన వినతి పత్రాలను మంత్రి సీతక్కకు, భద్రాచలం ఎమ్మెల్యే కు ప్రజలు అందజేశారు. మారుమూల అటవీ ప్రాంతంలో మంత్రి సీతక్క పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశంపై, పోలీసులు విస్తృతమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి**




మల్దకల్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని మండల ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి అన్నారు సోమవారం మేకలసొంపల్లి గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పట్టణాలలో నిర్వహించే స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండల స్థాయి అధికారులు గ్రామ ప్రత్యేక అధికారులు పంచాయితీ కార్యదర్శులకు ఐసిడిఎస్ సూపర్వైజర్లకు అంగన్వాడీ టీచర్లకు ఆశ వర్కర్లకు కార్యక్రమం పై అవగాహన కల్పించి దేశానిర్దేశాన్ని సూచించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రవితేజ స్కూల్ హెడ్మాస్టర్ ఆంజనేయులు గౌడ్ మరియు టీచర్స్ అంగన్వాడీ టీచర్లు స్వప్న సుజాత వర్కర్ జయమ్మ గ్రామపంచాయతీ సిబ్బంది అంజి రాముడు ఆంజనేయులు అనంతమ్మ వెంకటమ్మ మరియు గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు ఉన్నారు

## మల్దకల్ ఇన్చార్జి ఎంపీడీవోగా ఆంజనేయ రెడ్డి



మల్దకల్ (ప్రశ్నన్యూస్) మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఇంచార్జ్ ఎంపీడీవోగా ఆంజనేయ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇటిక్యాల ఎంపీవోగా పని చేస్తూ మల్దకల్ మండల ఎంపీడీవో అదనపు బాధ్యతలను తీసుకున్నారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపిఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి వడ్డేపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు.

## ఏడుచర్లపల్లి పంచాయతీలో స్వచ్ఛదనం పచ్చదనం



వాజేడు (ప్రశ్న న్యూస్ ) వాజేడు మండలంలోని ఏడుచర్లపల్లి గ్రామపంచాయతీ నందు 75వ వన మహోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఏడుచర్లపల్లి పంచాయతీ సెక్రెటరీ ఎంపీపీఎస్ స్కూల్ టీచర్స్ అంగన్వాడీ టీచర్స్ మహిళా సంఘాల సభ్యులు పాల్గొని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎంపీపిఎస్ స్కూల్ టీచర్స్ అంగన్వాడి టీచర్స్ మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ ఉన్నత పాఠశాలను పర్యవేక్షించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



నూగురు వెంకటాపురం (ప్రశ్న న్యూస్ ) వెంకటాపురం మండలం లక్ష్మీ నగరం గ్రామపంచాయతీలో ఐటీడీఏ ఆశ్రమ ఉన్నత పాఠశాలను పర్యవేక్షించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఉపాధ్యాయుల ను విద్యార్థులకు చదువుతో పాటుగా భోజన సదుపాయాలు సమయానికి అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ప్రతి ఒక్కరూ మంచి స్థాయికి రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హుస్సేన్, మోహన్ రావు, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, ఎండి నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా పద్మావతి బాధ్యతలు స్వీకరణ



ఓజిలి (ప్రశ్న న్యూస్) ఓజిలి మండల నూతన తహశీల్దార్ గా ఏ. పద్మావతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె దువ్వూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న నాంచారయ్య%ా% బదిలీల్లో భాగంగా గుంటూరు జిల్లాలోని వెళ్లారు. అనంతరం ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా కోట మండలం నుండి ఓజిలి మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ ఏ పద్మావతి మాట్లాడుతూ..భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యల వేదికలో రైతులు, ప్రజల నుండి వచ్చే వినతులు, ఫిర్యాదులను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మధు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




భద్రాచలం(ప్రశ్న న్యూస్ ) భద్రాచలం పట్టణ గ్రామపంచాయతీ ఆఫీస్ నందు 75వ వన మహోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలి

**- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని పర్యావరణాన్ని మనం కాపాడితే మనల్ని పర్యావరణం కాపాడుతుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపుమేరకు సోమవారం కెపిహెచ్బి కాలనీ రమ్యా గ్రౌండ్ పరిధిలో వార్డు కార్యాలయంలో స్వచ్ఛత - పచ్చదనం కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని స్వచ్ఛందంగా మొక్కలను పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా నాటిన ప్రతి మొక్క ను సంరక్షించుకునే భాధ్యత తీసుకోవాలని, మొక్కలుకు తగిన రక్షణ చర్యలు తీసుకోవలసిన బాధ్యత మొక్క నాటిన వారిదేనన్నారు. ప్రభుత్వ హరిత తెలంగాణ లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, ప్రవీణ్, అరవింద్ రెడ్డి, బచ్చుమల్లి, శివ చౌదరి, ఫణి కుమార్, అప్పారావు, ప్రకాష్ , రజిత, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# సింపుల్ అండ్ ఎఫెక్టివ్ గవర్నెన్స్ ఉండాలి

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జిల్లా యంత్రాంగంతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. గతంలో చాలా సార్లు ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేశాం కానీ ఇది చాలా ప్రత్యేకమన్నారు సీఎం. ఈ భేటీ చరిత్రనే తిరగరాసేది అవుతుందని అన్నారు. ఐదేళ్ల పాటు పూర్తిగా విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు అందరూ ఎక్కువ శ్రమించాల్సి వస్తోందని సూచించారు. అందుకే ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ఓన్ చేసుకోవాలని అన్నారు.

### లక్ష్యాలు స్పష్టంగా ఉన్నాయి

ప్రభుత్వం చాలా స్పష్టమైన లక్ష్యాలతో ముందుకెళ్తోందని అందుకు తగ్గట్టుగానే బ్యూరోక్రసీ పనితీరు మార్చుకోవాలని సూచించారు. తనతోపాటు కింది స్థాయి అధికారి వరకు అందరూ ఏరోజుకారోజు పని తీరును రివ్యూ చేసుకోవాలని సూచించారు. సీఎంవో పని తీరును కూడా ప్రతి శనివారం రివ్యూ చేసుకుంటామని ఆ వారంలో ఏం పనులు చేశాం, ప్రజలకు ఎంత వరకు అందుబాటులో ఉన్నామనే విషయాన్ని బేరీజు వేసుకుంటామన్నారు. మూడు నెలలకోసారి తనతోపాటు అందరి పని తీరుపై కూడా సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు

### హడావుడి వద్దు

ప్రజామోదంతో అధికారంలోకి వచ్చిన తాము డిక్టేటర్స్ కాదని.. ప్రజా సేవకులమనే విషయాన్ని మర్చిపోకూడదన్నారు చంద్రబాబు. గవర్నెన్స్ చాలా సింపుల్‌గా ఉండాలని ప్రతి వ్యక్తికి అందుబాటులో ఉంటేలా చూడాలన్నారు. తన పర్యటనలో కూడా ఎలాంటి ఆర్భాటాలు లేకుండా ప్రజలను తరలించే పరిస్థితి రాకూడదని వివరించారు. గతంలో మాదిరిగా పరదాలు కట్టడం, చెట్లు కొట్టడం, స్కూళ్లకు సెలవులు ఇవ్వడం లాంటివి అసలే వద్దని సూచించారు. తాను వచ్చినప్పుడు కూడా ప్రజలను ఆపి ఇబ్బంది పెట్టొద్దని తెలియజేశారు.

### మాట తీరు జాగ్రత్త

అధికారం ఉందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడి అవతలి వాళ్లను కించపరచొద్దన్నారు సీఎం. ప్రజలతో మాట్లాడే సందర్భంగా చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. వ్యవస్థల్లో ఉన్న వ్యక్తులు తప్పులు చేస్తే అది తనపై రిఫ్లెక్ట్ అవుతుందని అభిప్రాయపడ్డారు. పనుల విషయంలో ప్రజా ప్రతినిధులు అధికారుల వద్దకు వస్తే ఓపికతో సమాధానాలు చెప్పాలని పనులు చేసే వీలు లేకుంటే ఎందుకు చేయడం లేదో చెప్పాలని సూచించారు. అంతే కానీ తప్పులు చేయమని మాత్రం ప్రోత్సహించినట్టు కాదన్నారు.

### వాళ్ల భవిష్యత్ మీ చేతుల్లోనే

లక్షల మందికి రిప్రజెంట్ చేసే నేతలు వచ్చినప్పుడు వారి సమస్యలు విని పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు చంద్రబాబు. వాళ్లు ఐదేళ్లకోసారి పరీక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు. అందుకే ప్రజా సమస్యలు టైంబౌండ్ ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. వాళ్ల భవిష్యత్ అధికారుల పనితీరుపై ఆధారపడి ఉంటాయని వివరించారు. పనులు పూర్తైన తర్వాత అధికారులకు సంతృప్తి వస్తుందని పనుల క్రెడిట్ మాత్రం సదరు ప్రజాప్రతినిధులకు ఇవ్వాలని సూచించారు. అధికారులు రిటైర్ అయ్యే వరకు ఉద్యోగాల్లో ఉంటారు కానీ ప్రజా ప్రతనిధుల కాలపరిమితి ఐదేళ్లే అన్నారు. ఆ ఐదేళ్ల తర్వాత ప్రజల మనసులు గెలిస్తే వస్తారని లేకుంటే అసెంబ్లీలో కూడా అడుగు పెట్టే పరిస్థితి ఉండదన్నారు. అందుకే ఈ విషయంలో మాత్రం కోఆర్డినేషన్‌తో పనిచేయాలన్నారు.

# నాగార్జునసాగర్ డ్యామ్ గేట్లు ఎత్తిన అధికారులు

దిగువకు విడుదల చేశారు. అంతకుముందు ఎస్ఈ నాగేశ్వరరావు, సీఈ అనిల్ కుమార్ కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. తొలుత దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసేందుకు మూడుసార్లు సైరెన్ మోగించారు. అనంతరం ఒక్కో గేటును ఎత్తి ఆరు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు. ఒక్కో గేటు నుంచి దాదాపు 5 వేల క్యూసెక్కుల చొప్పున మొత్తం 30 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా, శ్రీశైలం నుంచి వచ్చే వరద అంచనా బట్టి గేట్ల సంఖ్యను మరింత పెంచే అవకాశం ఉంది. శ్రీశైలం నుంచి 4.40 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉండగా దాదాపు 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదలనున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే కృష్ణా పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. నల్గొండ, సూర్యాపేట, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 582.60 అడుగులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటి నిల్వ 290.51 టీఎంసీలుగా ఉంది. ప్రస్తుతం సాగర్ ఇన్ ఫ్లో 3,23,748 క్యూసెక్కులుగా ఉండగా.. ఔట్ ఫ్లో 83,331 క్యూసెక్కులుగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

ఈ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఇరవై వేల మంది ఉద్యోగులు ఉండేలా 10 లక్షల చదరపు అడుగుల స్థలంలో కాగ్నిజెంట్ సంస్థ ఈ సెంటర్ ను స్థాపించనుంది. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, ఆ కంపెనీ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలలో భాగంగా కాగ్నిజెంట్ సంస్థతో కొత్త సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. గత ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ నిర్ణయానికి పునాదులు పడ్డాయి. అద్భుతమైన సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ ఇతర రాష్ట్రాలతో పాటు పలు దేశాల సంస్థల్ని సైతం ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ హైదరాబాద్నగరంలో తమ కంపెనీ విస్తరణకు నిర్ణయం తీసుకుంది. కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ మాట్లాడుతూ.. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా మారుతున్న హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. నగరంలో నెలకొల్పే కొత్త సెంటర్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు వినియోగిస్తామం అన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్ లో అత్యాధునిక పరిష్కారాలను తమ సెంటర్ అందిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్ మరియు క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన టెక్నాలజీపై ఈ కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని తెలిపారు.

# గత ఐదేళ్ల పాలన గుణపాఠం

ఎన్నికల్లో విజయం సాధించామని తెలిపారు. అందుకే ఐదేళ్లు కూడా అంతకు మించిన డెడికేషన్‌తో ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఉన్నామని వివరించారు. దీన్ని గ్రహించిన అధికారులు తమ సేవలు అందించాలని అభిప్రాయపడ్డారు పవన్.

### ఇదే మా ప్రణాళిక

వ్యవస్థలను బతికించాలని కలెక్టర్లకు పవన్ సూచించారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వం కోసం మీ వెనుకాల మేం ఉన్నామని భరోసా ఇచ్చారు. మోడల్ స్టేట్‌గా ఉండే ఆంధ్రప్రదేశ్‌లో వ్యవస్థలను పూర్తిగా నాశనం చేశారని దాన్ని పూర్తిగా పునర్‌నిర్మించాలని అభిప్రాయపడ్డారు. తన శాఖకు సంబంధించిన లక్ష్యాలను అధికారుల ముందు పవన్ ఉంచారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేయబోతున్నట్టు పేర్కొన్నారు. గ్రామపంచాయతీలను బలోపేతం చేసే దిశగా ఇదో పెద్ద బృహత్ కార్యక్రమం అన్నారు. వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టును మరింతగా విస్తరించాలని సూచించారు. ఐదేళ్ల పాలనలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని, వ్యవస్థలను బతికించాలనే ఉద్దేశంతోనే అన్నీ తట్టుకొని నిలబడ్డామన్నారు పవన్ కల్యాణ్. తమ పాలన కూడా ఆ తప్పులు రిపీట్ కాకుండా జాగ్రత్త పడతామన్నారు.

### ఆ దుస్థితి మరోసారి రాకూడదు

వ్యవస్థలను ఆటబొమ్మలుగా చేసుకొని రాష్ట్రాన్ని పాతికేళ్లు వెనక్కి తీసుకెళ్లారని వైసీపీ పాలనపై విమర్శలు చేశారు పవన్. పాలన ఎలా ఉండకూడదో చూపించారని అన్నారు. ఇది తన మొదటి సమావేశమనని ఇంకా తాను కూడా చాలా నేర్చుకుంటున్నానని అన్నారు. ఈ క్రమంలో చేసిన తప్పులు ఏమైనా ఉంటే కచ్చితంగా తమకు తెలియజేయాలని చంద్రబాబును కోరారు పవన్ కల్యాణ్. మంత్రులు, అధికారుల తప్పుల వల్ల ప్రభుత్వం ఇరుకునే పడే పరిస్థితి, మందుకు వెళ్లలేని దుస్థితి రాకూడదని ఆకాంక్షించారు పవన్.

### చంద్రబాబు నాయకత్వంలో వృద్ధి పథంలో

ఆంధ్రప్రదేశ్‌లో జరిగే పరిణామాలు దేశ సమగ్రతపై ప్రభావం చూపబోతున్నాయని అభిప్రాయపడ్డారు పవన్ కల్యాణ్. విభజనతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు గత ఐదేళ్ల పాలన మరింత ఆగ్రహాన్ని తెప్పించిదన్నారు. అందుకే ఇకపై వేసే ప్రతి అడుగు చాలా జాగ్రత్తగానే ఉంటుందని భరోసా ఇచ్చారు. చంద్రబాబు అనుభవం కూటమి లక్ష్య సాధనకు ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు.

# స్కిల్ యూనివర్సిటీకి చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

సాయంత్రం భూమి పూజ కూడా చేసిన సంగతి తెలిసిందే. అసెంబ్లీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో స్కిల్ యూనివర్సిటీకి సంబంధించిన బిల్లును ప్రవేశ పెట్టారు. ఇందులో 17 కోర్సులు అందుబాటులో ఉంచుతామని.. యువతకు మెరుగైన శిక్షణ ఇస్తామని ప్రకటించారు. నిరుద్యోగుల సర్టిఫికెట్లు మాత్రమే ఉన్నాయని నైపుణ్యాలు లేవని గుర్తించి స్కిల్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా నిరుద్యోగుల్లో నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. యూనివర్సిటీలో యువతకు సాంకేతిక నైపుణ్యాలు కూడా నేర్పిస్తామని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు పార్టనర్ షిప్ తో నిర్వహించే ఈ యూనివర్సిటీలో సర్టిఫికెట్ కోర్సులను 3 రకాలుగా అందించనున్నారు. ఇందులో డిగ్రీ పట్టా కూడా ఇవ్వాలని నిర్ణయించారు. ఫీజు ఏడాదికి రూ.50 వేలుగా నిర్ణయించినట్టు ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. అంతేకాక, ఆ ఫీజు రీయింబర్స్‌మెంట్ తో పాటుగా హాస్టల్ వసతి కూడా కల్పిస్తామని తెలిపింది. వర్సిటీ భవనం పూర్తయ్యే వరకూ హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో 1500 మందికి, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ లో మరో 500 మందికి 6 కోర్సుల్లో క్లాసులు ప్రారంభిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. అనంతర కాలంలో యూనివర్సిటీని భవిష్యత్తులో వేర్వేరు జిల్లాలకు కూడా విస్తరింపజేయనున్నారు. ఇప్పటికే యూనివర్సిటీ కోసం ముచ్చర్లలో 57 ఎకరాల భూమిని కేటాయించారు. బేగరికంచెలో సొంత బిల్డింగ్ పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా బిల్డింగ్‌లో యూనివర్సిటీ కొనసాగనుంది.

# తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవు

న్యాయ నిపుణులు తెలిపారు. హైకోర్టు నిర్ణయం త్వరగా ప్రకటించకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉందన్నారు.

### త్వరలోనే ఉప ఎన్నికలు

తెలంగాణలో త్వరలోనే ఉప ఎన్నికలు తప్పవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయిస్తామని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయనతో పాటు ఎమ్మెల్యే హరీష్ రావు ఇతర ఎమ్మెల్యేల బృందం న్యాయ నిపుణులతో సోమవారం సుదీర్ఘంగా చర్చలు జరిపారు. సుప్రీంకోర్టు తీర్పులతో పాటు న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణుల సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగిస్తామన్నారు. ‘ఈ అంశంపై త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం. హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో నెల రోజుల్లోనే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం తేలిపోతుంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తాం. ఓ వైపు జాతీయ స్థాయిలో పార్టీ ఫిరాయింపులపై ముచ్చట్లు చెబుతూ తెలంగాణలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోంది. న్యాయస్థానాల సహకారంతో కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెబుతాం’ అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాగా, రాజ్యాంగ నిపుణులు, న్యాయ కోవిదులతో జరిగిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు, జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత భద్రతపై హైకోర్టును ఆశ్రయించిన జగన్

భద్రతనే ఇప్పుడు తగ్గించామని పోలీసు శాఖ వెల్లడించింది. జగన్ కు ఇప్పుడు సీఎం హోదా భద్రత ఇవ్వడం కుదరదని అధికారులు తేల్చిచెప్పారు. కాగా, జూన్ 3వ తేదీ నాటికి తనకు 900 మంది పోలీసులతో భద్రత ఉండేదని, ఇప్పుడు కూడా అదే భద్రత కావాలని జగన్ తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. జగన్ కు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం కూడా సరిగా లేదని తెలిపారు.

# కేసీఆర్‌కు కోర్టు నోటీసులు

తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసింది. ఈ మేరకు నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారుల బృందం కూడా ఇలాంటి నివేదికనే ఇవ్వటం గమనార్హం. దీంతో ప్రభుత్వం ఈ డ్యామేజీ వ్యవహారంపై జ్యుడీషియల్ కమిటీ వేసి విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఓవైపు జ్యుడీషియల్ కమిటీ విచారణ జరుగుతుండగా.. కేసీఆర్‌కు న్యాయస్థానం నుంచి నోటీసులు రావటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ వ్యవహారంలో భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు కేసీఆర్, హరీష్ రావు సహా మొత్తం 8 మందికి నోటీసులు జారీచేసింది. నాగవెల్లి రాజలింగమూర్తి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను స్వీకరించిన కోర్టు సెప్టెంబరు 5న విచారణ జరపనున్నట్లు పేర్కొంది. విచారణకు రావాల్సిందిగా 8 మందికి నోటీసులు జారీచేసింది. గతంలో భూపాలపల్లి ఫస్ట్ క్లాస్ ప్రిన్సిపల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరిగిన అనంతరం రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో.. ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి విచారణ జరుపనున్నారు. మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్‌పై గతేడాది అక్టోబరు 25న స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని ఆ తర్వాత జిల్లా ఎస్పీకి, డీజీపీకి కూడా కంప్లైంట్ చేసినట్టు తెలిపారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంతో పాటు ఎలాంటి చర్యలు తీసుకోనందున కోర్టును ఆశ్రయించినట్టు నాగవెల్లి రాజలింగమూర్తి పిటిషన్‌లో పేర్కొన్నారు.మొదట ఫస్ట్ క్లాస్ ప్రిన్సిపల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ వేస్తే కొట్టేసిందని దానికి కారణాలను కూడా తనకు తెలియజేయలేదని రాజలింగమూర్తి తెలిపారు. విధిలేని పరిస్థితుల్లో హైకోర్టును ఆశ్రయించానని ఆ తర్వాత రివిజన్ పిటిషన్‌ను జిల్లా కోర్టులో దాఖలు చేయాల్సిందిగా సూచించడంతో ఇప్పుడు పిటిషన్ వేసినట్టు రాజలింగమూర్తి పేర్కొన్నారు. బ్యారేజీలోని ఏడో బ్లాకులో పిల్లర్ భూమిలోకి కుంగిపోవడం, పెద్ద శబ్దంతో ఒక పిల్లర్‌కు పగుళ్లు రావడంతో అసిస్టెంట్ ఇంజినీర్ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఇందులో తీవ్రవాద శక్తుల ప్రమేయం ఉందనే అనుమానాన్ని వ్యక్తం చేస్తూ పోలీసులు ఐపీసీ సెక్షన్ 427 ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారని మరుసటి రోజే దాన్ని క్లోజ్ చేశారని పిటిషనర్ గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ (లక్ష్మీ బ్యారేజీ)కు డిజైన్ మొదలు నిర్మాణంలో నాణ్యతా లోపం, నిర్వహణలో నిర్లక్ష్యం వరకు అప్పటి సీఎం కేసీఆర్, ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీశ్ రావు సహా ఒక్కో స్థాయిలో ఒక్కొక్కరు బాధ్యులుగా ఉన్నారని రివిజన్ పిటిషన్‌లో పేర్కొన్నారు. కేసీఆర్, హరీష్ రావుతో పాటు అప్పటి ఇరిగేషన్ సెక్రటరీ రజత్ కుమార్, సీఎంఓ కార్యదర్శి స్మితా సభర్వాల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ హరిరామ్, చీఫ్ ఇంజినీర్ శ్రీధర్, ప్రాజెక్టు కాంట్రాక్టు దక్కించుకున్న మెఘా నిర్మాణ సంస్థ అధినేత కృష్ణారెడ్డి, బ్యారేజీని నిర్మించిన ఎల్ అండ్ టీ ప్రతినిధులను పిటిషనర్ ప్రతివాదులుగా పేర్కొనడంతో ఈ ఎనిమిది మందికీ భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి నోటీసులు జారీచేశారు. అయితే సెప్టెంబరు 5న విచారణ జరగనున్న నేపథ్యంలో నోటీసులు ఇచ్చిన ఈ ఎనిమిది మంది హాజరవుతారా? లేక వారి తరఫున న్యాయవాదుల్ని పంపుతారా? అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. విద్యుత్ కమిషన్ పంపించిన నోటీసులను ఖండిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించినట్టుగానే మేడిగడ్డ విషయంలోనూ కోర్టు నోటీసులపై కూడా హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయిస్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది.

# పాల్వంచ కేటీపీఎస్‌లో 8 కూలింగ్ టవర్ల కూల్చివేత

మెయింటెనెన్స్ ప్లాంట్ మూతబడింది. కూలింగ్ టవర్లు ఉన్న ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో వాటిని కూల్చివేయాలని కేటీపీఎస్ నిర్ణయించింది. ఈ క్రమంలో 2023 జనవరి 18 నుంచి పాత కర్మాగారానికి సంబంధించిన టవర్ల కూల్చివేత ప్రక్రియ పనులు జరుగుతున్నాయి.

ఈ టవర్ల కూల్చివేతకు జెన్‌కో ద్వారా టెండర్లను ఆహ్వానించారు. హెచ్ఆర్ కమర్షియల్‌కు కొన్ని నెలల క్రితం రూ.485 కోట్లకు కాంట్రాక్ట్ ఇచ్చారు. పాత కేటీపీఎస్ ప్లాంట్‌లో 100, 120 మీటర్ల ఎత్తులో ఉన్న పలు కూలింగ్ టవర్లను గత ఫిబ్రవరిలో నేలమట్టం చేశారు. 1965-67 నుంచి 1978 వరకు దశలవారీగా నిర్మించిన ఏ, బీ, సీ పవర్ స్టేషన్లలో 720 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం ఎనిమిది కూలింగ్ టవర్లను నిర్మించారు.

ఈ టవర్ల కూల్చివేత ప్రక్రియను జైపూర్‌కు చెందిన ప్రైవేటు సంస్థ చేపట్టింది. ట్రాన్స్‌కోతో పాటు జిల్లా కలెక్టర్ అనుమతులు పొందిన తర్వాత కూల్చివేత చేపట్టారు. 30 మంది సిబ్బంది దాదాపు నెల రోజుల పాటు సన్నాహాలు చేశారు.

మూడు దశల్లో కూల్చివేత కొనసాగింది. మొదట ‘ఏ’ స్టేషన్‌లోని 102 మీటర్ల ఎత్తుగల నాలుగు కూలింగ్ టవర్లను, ఆ తర్వాత 115 మీటర్ల ఎత్తుగల నాలుగు టవర్లను రెండు దశల్లో నేలమట్టం చేశారు. వీటిని కూల్చేందుకు ఇంప్లోషన్ టెక్నిక్ ను ఉపయోగించారు.

# ఆందోళనలతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్

ప్రధాని నివాసాన్ని ఆందోళనకారులు చుట్టుముట్టడంతో షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచి పరారయ్యారు. అయితే ఈ నిరసనల వెనుక ఓ కోర్టు తీర్పు ఉండటం గమనార్హం. బంగ్లాదేశ్‌లో విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసన హింసాత్మకంగా మారింది. సివిల్ సర్వీసెస్ ఉద్యోగాల్లో కోటా రద్దు చేయాలన్న డిమాండ్‌తో గత నెలలో మొదలయ్యాయి. చివరకు ఈ నిరసనలు ప్రభుత్వ వ్యతిరేకంగా మారాయి. 1971 సంవత్సరంలో బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం వచ్చింది. ఈ క్రమంలోనే ఆ ఉద్యమంలో పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 1972లో అప్పటి ప్రధాని, బంగ్లా జాతి పిత, షేక్ హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహ్మాన్ ఒక చట్టం తీసుకువచ్చారు. అయితే ఈ చట్టాన్ని 2018 లో తీవ్ర నిరసనలు వ్యక్తం కాగా అప్పుడు ప్రధానమంత్రిగా ఉన్న షేక్ హసీనా రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే షేక్ హసీనా తీసుకున్న ఆ రద్దు నిర్ణయాన్ని ఇటీవల హైకోర్టు కొట్టివేసింది. దీంతో మరోసారి బంగ్లావాసుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఈ హైకోర్టు తీర్పుపై స్టే విధిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినా యువతలో ఆగ్రహం చల్లారలేదు.రిజర్వేషన్లను రద్దు చేస్తూ షేక్ హసీనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 1971లో మృతిచెందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు హైకోర్టుకు ఎక్కారు. ఆ పిటిషన్లను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఈ ఏడాది జూన్‌లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కొట్టిపారేస్తూ సంచలన తీర్పు వెలువరించింది. దీంతో ఆ రిజర్వేషన్ల కోటా వ్యవస్థ మళ్లీ అమల్లోకి వచ్చింది. కోర్టు కొత్త ఆదేశాలతో ప్రభుత్వ ఉద్యోగాల్లో 56 శాతం కోటా ప్రత్యేక గ్రూపులకు రిజర్వ్ చేశారు. ఫ్రీడం ఫైటర్ల మనవళ్లు, మనవరాళ్లు, మహిళలకు రిజర్వేషన్లను పెంచారు. దీంతో బంగ్లాదేశ్‌లో నిరుద్యోగ యువత ఆందోళనకు దిగింది. ఫ్రీడం ఫైటర్ల కుటుంబాల్లో మూడో తరానికి ఎందుకు రిజర్వేషన్ ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ యువత ఇటీవల బంగ్లా వీధుల్లో నిరసన ప్రదర్శన చేపట్టారు. మెరిట్ ఆధారంగా పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు వెల్లువెత్తుతుండటంతో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు వివాదాస్పద కోటా వ్యవస్థను రద్దు చేసింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో 93 శాతం మెరిట్ ఆధారంగా నియమించాలని మిగిలిన 7 శాతం మాత్రమే స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ఇవ్వాలని తన ఆదేశాల్లో సుప్రీంకోర్టు పేర్కొంది. నిరసనలు చేపడుతున్న విద్యార్థి నేతలు దేశవ్యాప్తంగా సహాయ నిరాకరణ ఉద్యమానికి పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి పన్నులు కట్టబోమని, బిల్లులు చెల్లించబోమని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.అయితే షేక్ హసీనా ప్రాతినిథ్యం వహిస్తున్న అవామీ లీగ్ పార్టీతో సంబంధాలున్న వ్యక్తులకు మాత్రమే ఈ రిజర్వేషన్లతో ప్రయోజనం పొందుతున్నారని నిరసనకారులు ప్రధానంగా ఆరోపించారు. ఈ క్రమంలో షేక్ హసీనా ప్రభుత్వంపై ఆందోళన కారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ రోడ్లపైకి వచ్చారు. మరోవైపు రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపైనా నిరసనకారులు సంతృప్తి చెందలేదు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లను పూర్తిగా రద్దు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ మాజీ ఆర్మీ చీఫ్ ఇక్బాల్ కరీం కూడా ఆందోళనకారులపై షేక్ హసీనా ప్రభుత్వం తీసుకున్న చర్యలపై తీవ్రంగా మండిపడ్డారు. మరోవైపు ప్రస్తుత బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జమాన్ ఆందోళన చేస్తున్న వారికి మద్దతు ఇవ్వడంతో దేశంలో అల్లర్లు మరింత పెరిగాయని విమర్శలు వెల్లువెత్తున్నాయి. అయితే బంగ్లాదేశ్‌లో తాజాగా జరిగిన హింసాత్మక ఘటనల వెనుక పాక్ సైన్యం, ఇంటెలిజెన్స్ ఏజెన్సీ, ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ - ఐఎస్ఐ ఉందా అనే అనుమానాలు తాజాగా వ్యక్తం అవుతున్నాయి. బంగ్లాదేశ్‌లోని ఛత్ర శివిర్ అనే విద్యార్థి సంస్థ ఈ హింసకు ప్రేరేపించినట్లు తెలుస్తోంది. అయితే ఛత్ర శివిర్ అనేద సంస్థ బంగ్లాదేశ్‌లోని నిషేధిత జమాత్ ఏ ఇస్లామీకి చెందిన ఒక శాఖ కావడం గమనార్హం. జమాతే ఇస్లామీకి పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ మద్దతు ఉందని సమాచారం. దీంతో ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఐఎస్ఐ కూడా జోక్యం చేసుకుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి సైనిక పాలన విధించాం

వకార్ ఉజ్ జమాన్ సందేశం వెలువరించారు. అన్ని రాజకీయ పార్టీలతో చర్చించిన తర్వాత బంగ్లాదేశ్ లో సైనిక పాలన విధించినట్టు ప్రకటించారు. త్వరలోనే తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బంగ్లాదేశ్ లో కర్ఫ్యూ, అత్యవసర పరిస్థితి విధించాల్సిన అవసరం లేదని, ఇవాళ రాత్రి లోగా పరిస్థితులను అదుపులోకి తెస్తామని ధీమా వ్యక్తం చేశారు. హింసను ఆపాలని ఆయన బంగ్లాదేశ్ పౌరులకు విజ్ఞప్తి చేశారు. దేశంలో త్వరలోనే శాంతిని నెలకొల్పుతామని పేర్కొన్నారు.

# భారత్‌కు చేరుకున్న షేక్ హసీనా

నేరుగా లండన్ వెళ్లనున్నారు. షేక్ హసీనా ప్రయాణిస్తున్న బంగ్లాదేశ్‌కు చెందిన సీ-130 విమానం భారత గగనతలంలోకి ప్రవేశించిన వెంటనే భారత వైమానిక దళం యుద్ధ విమానాలు గాల్లోకి ఎగిరాయి. కొద్దిసేపు సీ-130 విమానాన్ని భారత ఫైటర్స్ జెట్లు అనుసరించాయి. ఈ సీ-130 విమానంలో షేక్ హసీనా భారత్ చేరుకున్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు భారత వాయుసేన, సైన్యం ముందే సిద్ధమైనట్లుగా విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

## కొత్తపేట శివ రామాలయంలో ఘనంగా శ్రావణమాస పూజలు

**బద్వేలు** పవిత్ర శ్రావణమాసంలొ సందర్భంగా రాయచోటి లోని కొత్తపేట శివరామాలయం దేవాలయంలో సోమవారం నుండి శ్రావణమాస పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అన్నదాత ఏనుగుల విశ్వనాథ ధర్మకర్త వీరయ్య ఆహ్వానం మేరకు రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం పలికి దేవాలయంలో అర్చకులు ప్రసాద్ బాబు చేత ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఆలయ కమిటీ పురం వీరయ్య,ఏనుగుల విశ్వనాథ తదితరులు ప్రసాద్ బాబు కు ఘజమాల వేసి శాలువాకప్పి సన్మానం చేసారు, తదుపరి పేదప్రజలకు అన్నదానం కార్యక్రమాన్ని ప్రసాద్బాబుప్రారంభించారు ,ఈకార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనేయులు ,గోరంట్ల రవి, బసిరెడ్డి స్వామి, నాగార్జున, పసుపులేటి నాగేంద్ర, బడిశెట్టి రవి ,సాయిరాం రాజు,నాగేంద్ర,రెడ&ధయ్య,ఆఫ్రోజ్, చిన్నకృష్ణ నాయుడు,, టీఎన్ఎస్ఎఫ్ శివ,ప్రవీణ్ రాజు,వాకా వాసు, జనార్దన్, సురేంద్ర,,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహన్ రంగావిగ్రహా ఆవిష్కరణ

**పెంటపాడు** బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యం గా మన నాయకుడు వంగవీటి మోహనరంగా పోరాటం మనకు స్ఫూర్తి అని పనస పూర్ణచంద్రరావు తెలిపారు,పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం రావిపాడు గ్రామం లో వంగవీటి మోహన్ రంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా కాపు నాయుకులు పనస పూర్ణచంద్రరావు(తలపాలెం బుజ్జి) పాల్గొన్నారు.కాపులు అంటే అల్లరి మూక అని ముద్ర పడింది దాని రూపుమాపడానికి రక్త దానం,పేద ప్రజలకు సహాయ కార్యక్రమలు చేసి ప్రజా సేవకులు గా మనం ముద్ర వేసుకోవాలి పేర్కొంటున్నారు.,మనం కలసి గట్టుగా ఉండాలి బలహీన వర్గాలకు తోడుగా ఉండాలి అని పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు.సర్పంచ్ పెన్నాడా సూర్యనారాయణ, మాజీ సొసైటీ చైర్మన్ వెంకటరమణ,జనసేన అధ్యక్షులు మునగాల శివ, మునగాల బాబ్జి ,అడపా నారాయణ మూర్తి,మేక శ్రీనివాసు, ధనరాజు, పెన్నాడా రాఘవులు, దేవా సత్యనారాయణ, దేవా వెంకన్న పెన్నాడా శ్రీనివాసు మరియు కమిటీ సభ్యులు పాల్గున్నారు.

# కేజ్రీవాల్‌కు కోర్టులో చుక్కెదురు

కేజ్రీవాల్‌తోపాటు మాజీ మంత్రులు సత్యేందర్ జైన్, మనీష్ సిసోడియాలు తీహార్ జైలులోనే ఏళ్ల తరబడి ఉంటున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలల క్రితం అరవింద్ కేజ్రీవాల్ కూడా తీహార్ జైలుకు వెళ్లగా.. వీరికి బెయిల్ మాత్రం లభించడం లేదు. ఈడీ కేసులో బెయిల్ లభించినా సీబీఐ కేసులో మాత్రం అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదురైంది. ఇప్పటికే ఈడీ దాఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయగా సీబీఐ దాఖలు చేసిన కేసులో తాజాగా ఢిల్లీ హైకోర్టు అరవింద్ కేజ్రీవాల్‌కు షాక్ ఇచ్చింది. సీబీఐ అరెస్ట్ చేయడాన్ని సమర్థించిన ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఢిల్లీ మద్యం కేసులో అక్రమాలపై కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టును చేయడాన్ని ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. ఈ కేసులో తనను సీబీఐ అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా తాజాగా విచారణ కోర్టు జరిపింది. సరైన కారణాలు లేకుండా సీబీఐ అరెస్ట్ చేసిందని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవని గుర్తించిన జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ నేతృత్వంలోని ధర్మాసనం ఆ పిటిషన్‌ను కొట్టి వేసింది. దీంతో తనకు బెయిల్ మంజూరు చేయాలని కేజ్రీవాల్ చేసుకున్న దరఖాస్తును కూడా ఢిల్లీ హైకోర్టు కొట్టి వేసింది. అయితే బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు సూచించింది.

# కాగ్ రిపోర్ట్ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు చెంపదెబ్బ

## - బంగారు బాతు లాగా తెలంగాణ కు బంగారు గుడ్ల ను ఇస్తున్నకేంద్రం

## - తెలంగాణ కు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి - బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమ డిమాండ్



**హైదరాబాద్** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన అంఉ రిపోర్ట్ లో కేంద్రం ఒక్క హెల్త్ సెక్టార్ లో 2016 - 2022 ఆర్థిక సంవత్సరాలకు తెలంగాణ కు ఇచ్చిన నిధుల వివరాలు కేంద్రం బంగారు బాతు గుడ్లను ఇస్తుందనడనికి నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమ అన్నారు. పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాలలో ముఖ్యమంత్రి, మంత్రులు వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడారు .ద్రం నుండి నిధులు వచ్చినా రాలేదని అబద్ధాలు చెప్పారు. కాగ్ రిపోర్ట్ కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు చెంపదెబ్బ లాంటిది. ప్రభుత్వం ను ఎడమచేయితో చెంపదెబ్బ కొట్టినట్టుంది రిపోర్ట్ వైద్య ఆరోగ్య శాఖ కు కేంద్రం నుంచి వచ్చిన నిదులు , తిరిగి వెళ్ళి పోయిన నిధులు ఈ రిపోర్ట్ లో చెప్పారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బంగారు బాతు గుడ్డు లాంటిదన్నారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి లు గాడిద గుడ్డు స్తోత్రం పాటిస్తున్నారని ఆమె విమర్శించారు.42 శాతం డెవల్యుషన్ ఫండే కాకుండా అనేక మార్గంలో డబ్బు ఇస్తుంది కేంద్ర ప్రభుత్వం కేంద్రం ను బద్నాం చేసేందుకు అప్పటి కేసీఆర్, ఇప్పుడు రేవంత్ ప్రయత్నం చేస్తున్నారన్నారు. గతం లో కేసీఆర్ ప్రధాని మోదీ వచ్చినప్పుడు అనేక కారణాలతో కలువకుండా తప్పించుకున్నాడుఇప్పుడు మోదీ ని బడేబాయ్ అంటూ చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మోదీ ని తిడుతున్నారు .ఒకరు కలవకుండా నిందించి మరొకరు కలిసి నిందించి , నిందించడమే ప్రధాన ఉద్దేశం గా పెట్టుకున్నారు తప్ప తెలంగాణ అభివృద్ధి కోసం కలిసి పని చేయాలనే ఉద్దేశం లేదన్నారు.కేంద్రం పై కొట్లాట పెట్టుకోవడం కోసం రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిన బిఆర్ఎస్ ను కలిసి పోరాటం చేద్దాం అని పిలుపు నిచ్చిన కాంగ్రెస్ , తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉంటే వారికి ఒక నివేదిక ఇచ్చి తెలంగాణ కు ఇవి కావాలి అని ఎందుకు అడగరు...?అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే మీకు ముఖ్యమని దీన్ని బట్టి అర్థమైతుంది.నేషనల్ హెల్త్ మిషన్ 2017 నియమాల ప్రకారం వైద్య ఆరోగ్య శాఖ కు 8 శాతం బడ్జెట్ కేటాయించాలి, కాని 3.9 శాతయే కెటాయించారు. గత ప్రభుత్వం 5 శాతం కేటాయించి ఆ మొత్తం కూడా ఖర్చు చేయలేదు కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 2016 నుంచి 2022 వరకు కేంద్రం తెలంగాణ కు కేటాయించిన నిధులు2016-17 లో 1201 కోట్లు,2017-18 లో 1660,2018-19 లో 1466 ,2019-20 లో 2030,2020-21 లో 2310,2012-22 లో 939కోట్లు అని తెలిపారు.నేషనల్ హెల్త్ మిషన్ కింద కేంద్రం వాట 60% ప్రకారం 2016 నుంచి 2022వరకు విడుదల చేసిన నిధులు856, 570,520,649,1765,1246 కోట్ల రూపాయలు .కేంద్ర ప్రభుత్వం టీవీవిపి లకు 3.20కోట్లు విడుదల చేసింది దానిని డ్రా చేసుకుని ఏ పని చేయలేదు ఐటీడీఏ కింద 25కోట్ల రూపాయలు వస్తే 12.5 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది ఔఖఅఆఅూ అమలు కోసం కేంద్రం 32.59 కోట్లు ఇస్తే రాష్ట్రం తన వాటా విడుదల చేయలేదన్నారు.అయూష్ మిషన్ కింద ఆరేళ్ల లో కేంద్ర ప్రభుత్వం 68 కోట్ల రూపాయలు ఇచ్చింది, టీబీ నియంత్రణ కోసం 176 కోట్ల రూపాయలు కర్చు పెట్టింది కుష్టు రోగ నివారణ కోసం 24 కోట్లు కెటాయింపుమలేరియాను పారద్రోలేందుకు కోట్ల రూపాయలు కేటాయించింది పీఎం మాతృ వందన యోజన కింద మాతృ మూర్తులకు ఇచ్చే డబ్బులతో కేసీఆర్ కిట్ కంటే ఎక్కువ పేరొస్తుంది అని వాటిని వాడుకోలేదు ఆసుపత్రుల నిర్మాణం కోసం నిధులు ఇస్తే దారి మల్లిస్తారుదారి మళ్లించలేని నిధులను తీసుకుని తీసుకోలేదు అని అబద్దాలు చెబుతారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి గాడిద గుడ్డు కాదు బంగారు బాతు గుడ్డు ఇస్తుందన్నారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ఒకరిపై ఒకరు ధూషించుకుని అప్రాప్రియేషన్ బిల్లు పై కూడా చర్చ లేకుండా ముగించారు తెలంగాణ వచ్చాక నిర్వీర్యం అయిన రంగాలు విద్యా, వైద్య శాఖలేరాష్ట్ర బడ్జెట్ లో 8 శాతం నిధులు కేటాయించాలి. నిర్దిష్టమైన ఆరోగ్య ప్రణాళిక ప్రకటించాలి.వైద్య శాఖలో సిబ్బంది నియామకాలు చేపట్టలేదు అనేక ఆసుపత్రులలో సిబ్బంది లేరు ఆసుపత్రుల నిర్మాణం పూర్తి చేయడం లేదు, ఎక్విప్మెంట్ కూడా లేదు బస్తీ దవాకనల్లో సైతం బీపీ , షుగర్ ట్యాబ్లెట్ లు కూడా అందుబాటులో లేవు సీ సెక్షన్ ఆపరేషన్ లు లు 60 శాతం ఉన్నాయని కాగ్ రిపోర్ట్ చెబుతోంది నార్మల్ డెలివరీ లు పెంచేందుకు ఏం చేస్తున్నారు రాష్ట్రం నడవాలంటే కయ్యం పెట్టుకోవడం కాదు మనకు ఇవి కావాలని ఒక రిపోర్టు ను రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులకు ఎందుకు ఇవ్వరు కేసీఆర్ బాటలో నడవాలి, కేంద్ర ప్రభుత్వం ను బద్నాం చేయాలి అని చూస్తున్నారు వచ్చిన నిధులను తీసుకుంటాం కయ్యం పెట్టుకుంటాం అంటే ప్రజలు తెలివి లేని వారు కాదు తెలంగాణ కు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలిగ్రామీణ ప్రాంతాల్లో కూడా జరుగుతున్న అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అని ప్రజలందరికీ తెలుసునన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనంతో నగరం పరిశుభ్రంగా ఉంటుంది




బోడుప్పల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం తో నగరం అభివృద్ధి సాధ్యమవుతుందని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. ఆగస్టు 5 నుండి 9 వరకు చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సీడీఎంఏ అడిషనల్ డైరెక్టర్ శ్యామ్ జాన్సన్ తో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మన నగరాన్ని మన ఇంటితో సమానంగా పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వీధి కుక్కల నియంత్రణ, చెత్తను వేరు చేయడం, మొక్కలు నాటడం,దోమల నివారణ కో డ్రై పాటించడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమీషనర్ జీ. రామలింగం, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు కొత్త దుర్గమ్మ, మహేశ్వరి, జక్కల పద్మ,బొమ్మకు సుగుణ, సుమన్ నాయక్, చీరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ పద్మావతి ని కలిసిన మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు తేదేపా నేతలు



ఓజిలి (ప్రశ్న న్యూస్) ఓజిలి మండలం నూతన తహసీల్దార్ గా బాధ్యతలు తీసుకున్న ఏ . పద్మావతి ని స్థానిక తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడుతేదేపా నేతలతో కలిసి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా బెలుగుప్ప మండలంలో నెలకొన్న పలు సమస్యలను మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. తహసీల్దార్ సానుకూలంగా స్పందించి తన దృష్టికి వచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ , మైలం మధుసూదన్ రెడ్డి,అట్ల మల్లికార్జున యాదవ్ , అల్లా బక్ష,రఫీ, కోటేశ్వరరావు యాదవ్, మానమల తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు, ప్రభాకర్ నాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నూతన తహసీల్దార్ పద్మావతి ని కలిసిన బట్ల కనుపూరు తేదేపా నేతలు



ఓజిలి (ప్రశ్న న్యూస్) ఓజిలి మండలం నూతన తహసీల్దార్ గా బాధ్యతలు తీసుకున్న ఏ . పద్మావతి ని ఓజిలి మండలం లోని బట్ల కనుపూరు గ్రామానికి చెందిన తేదేపా నేతలునాయకులు పెరంశెట్టి నాగయ్య,కలిశెట్టి నారాయణ , కోడిపిల్ల సురేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని కొరారు.

## అభివృద్ధి నిర్మాణ పనుల్లో సంభందిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలి

### - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రోడ్లు డ్రైనేజీ పనులను మొదలు పెట్టాలని అదేవిధంగా నాలా పనులలో జాప్యం లేకుండా సత్వరమే పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బాలానగర్ డివిజన్లోని దిల్ కుష్ నగర్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మరియు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వర్షాలు రావడం వల్ల డ్రైనేజీలు పొంగిపొర్లటం రోడ్లు సరిగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా గత కొన్ని నెలలుగా నిర్మాణం చేపడుతున్న నాలా పనులలో జాప్యం జరుగుతుందన్నారు. అధికారులు సత్వరమై పనుల్లో జాప్యం చేయకుండా ప్రజలకు అవసరమైన రోడ్డు డ్రైనేజీ పనులను పూర్తిచేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు.

# పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**సిద్దిపేట** గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అన్నారు. ప్రభుత్వం గ్రామాలు, పట్టణాలలో పచ్చదనం పరిశుభ్రత పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మొదటి రోజు మర్కుకు మండలం పాములపర్తి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి పచ్చదనం పరిశుభ్రత పై నినాదాలు చేస్తూ గ్రామం మొత్తం తిరిగి పల్లె ప్రకృతి వనంలో విద్యార్థులు, గ్రామ ప్రజలనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పచ్చదనం-పరిశుభ్రత ప్రజలు అందరి బాధ్యత అని, స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమం ద్వారా పరిశుభ్రత మరియు పచ్చదనం వలన కలిగే లాభాలను ప్రజలకు తెలియచెప్పి ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మరియు మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిది అని చెత్తను ఏరివేయడానికి గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్స్ తో పాటు ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నాయని ఇంటింటికి తిరిగి తడి పొడి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్లలో వేరుచేసి వర్మి కంపోస్టు తయారుచేసి రైతులకు అందించడం జరుగుతుందని అన్నారు. తద్వారా వ్యాధులు కూడా ప్రభలే అవకాశాన్ని నిరోధించగలుగుతాము అన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. మిషన్ భగీరథ పైపుల ద్వారా శు ద్ధమైన త్రాగునీటినీ సరఫరా చేస్తున్నామని ప్రజలు వాటిని తాగాలని అన్నారు. వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి, క్లోరినేషన్ చేస్తూ అధికారులు నీరు కలుసితం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి కలుషితం వలన డయేరియా లాంటి వ్యాధులు వస్తాయి కాబట్టి ప్రజలు బయటకు వెళ్ళినప్పుడు కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని అన్నారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులకు కారణం వస్తుంది కాబట్టి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, ఫ్రైడే నాడు డ్రైడే నిర్వహించి నిలువ నీటిని పారబోయాలని ఉన్నారు. పల్లె ప్రకృతి వనంలో 5 నిమిషాలు తిరిగితే అడివిలో తిరిగిన ఫీలింగ్ వచ్చిందని చెట్ల వలన ఎంతో చల్లగా ఉందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. గ్రామం నర్సరీలో కావలసినన్ని ముక్కలు అందుబాటులో ఉన్నాయని స్కూల్స్ ఇతర ప్రభుత్వ సంస్థలు, రోడ్లకు ఇరువైపులా మరియు కమ్యూనిటీ ప్లాంట్లను దాంతోపాటు ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలను నాటాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు ఏదేని బర్త్డే లేదా ఇతర అకేషన్లలో ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షిస్తే మీరు స్కూల్ నుండి బయటకు వెళ్ళేటప్పుడు పెరిగి పెద్దగైతాయని అన్నారు. స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమం పైన పాఠశాలలో నిర్వహించే ఉపన్యాసం, వకృత్వం పోటీల్లో అందరూ పాల్గొనాలి. అదేవిధంగా క్రీడా స్ఫూర్తితో పచ్చదనం స్వచ్ఛతనం కార్యక్రమంలో కూడా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని, ఈ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జల్, ఏపిఎమ్ బ్రహ్మచారి, పంచాయతీ సెక్రెటరీ, పాఠశాల హెచ్, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు-50

**సిద్దిపేట** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణి వినతులు ఆయా శాఖల అధికారులు అర్జి దారులు మళ్లీ అర్జి పెట్టుకోకుండా సత్వరమే పరిష్కరించి న్యాయం చేయ్యాలన్నారు.భూ సంబంధిత, ఇండ్లు, ఆసరా పింఛన్లు మొత్తం దరఖాస్తులు 50 స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చాగలమర్రిలో చౌడేశ్వరి అమ్మవారి ఘనంగా జయంతి వేడుకలు



**నంద్యాల** మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో వెలసిన చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతోత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు విశేషాలంకరణ నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయం వద్ద తీర్థ ప్రసాదాలు , అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ చౌడేశ్వరిదేవి అమ్మవారికి ఆషాడ మాసంలో అమావాస్యరోజున ఆమె జయంతి ఉత్సవాలను నిర్వహించడం పూర్వీకుల నుంచి ఆనవాయితీగా వస్తోందని , ఉదయం నుంచి మహిళలు ఉపవాసాలతో దీక్ష చేసి అమ్మ వారికి పొంగళ్లు సమర్పించి బోనం మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు.మహిళల ఆధ్వర్యములో లలితా పారాయణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బడిగెంచల రఘురాం ధర్మపత్ని అనుషా , బడిగెంచల చక్రపాణి ధర్మపత్ని మాధవీలత ,

# ప్లాస్టిక్ ఫ్రీ దిశగా పయనిద్దాం..!

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్** మహిళా స్వశక్తి సంఘాల సభ్యులందరు ప్రజలను భాగస్వాములను చేయాలితడి-పొడి చెత్తను వేరుగా చేసి చెత్తబుట్టలో వేసెలో పిల్లలు వారి తల్లిదండ్రులకు తెలియజేయాలి ఇంటి వద్దే కంపోస్టు ఎరువును తయారు చేసుకొవాలి భోజనాన్ని వృదాగా పడేయకుండా తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలి.పాఠశాలల్లో కిచెన్ గార్డెన్, హెర్బల్ గార్డెన్ లకు ప్రాధాన్యత ఇవ్వండి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం?పచ్చదనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని మనమందరం ప్లాస్టిక్ ను దూరంగా ఉంచి మన నగరాన్ని, గ్రామాన్ని ప్లాస్టిక్ ఫ్రీ గా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. సోమవారం మానకొండూరు మండలం అన్నారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛధనం ? పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఆగస్టు 5 నుండి 9 వరకు ఈ స్వచ్ఛదనం ? పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, మహిళా స్వశక్తి సంఘాల సభ్యులందరు కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వారందరు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో బాగస్వాములయ్యేలా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా 740 మరుగుదొడ్లు లేని ఇండ్లు గుర్తించడం జరిగిందని, వాటన్నింటిని వెంటనే మార్కింగ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రోజువారీ కార్యక్రమాలను గురించి వివరిస్తూ 6న గ్రామంలో ప్రజలకు నల్లాల ద్వారా సరఫరా చేసే మంచినీరు ఎంత స్వచ్ఛంగా ఉన్నాయనే విషయాన్ని మీ ముందే పరీక్షించి నల్లా నీటిపై అనుమానాలను నివృత్తి చేయడం జరుగుతుందని మరియు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి ఇంటికి మొక్కలను అందించడం జరుగుతుందని తెలియజేశారు. 7వ తేదీన పరిసరాలను పరిశుభ్రం చేసి, 8న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఇంటింటి ఫీవర్ సర్వేను నిర్వహించడం జరుగుతుందని, వర్షాకాలం అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాటు గ్రామంలో కోతులు, కుక్కల బెడద ఉన్న చోట జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 9న ప్రభుత్వ కార్యాలయ భవనాలు, పాఠశాలల్లో ను క్లీన్ చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, అదే విధంగా మహిళా సంఘాల నేతృత్వంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇళ్లలో తడి-పొడి చెత్తను వేరు వేరుగా ఉంచుకునేలా పిల్లలందరు వారి తల్లిదండ్రులకు తెలియజేయడంతో పాటు ఆచరణలో చూపించాలన్నారు. చెత్తను ఎక్కడ పడితె అక్కడ పడేయకుండా చూడడంతో పాటు తడి-పొడి చెత్తగా వేరు చేసి ఇంటిలోనే కంపోస్టు ఎరువును తయారు చేసుకొనేలా చూడాలన్నారు. కూరగాయలు, ఇంటి సామాన్లు మరియు మాంసాహారం కొనుగోలు చేసినప్పుడు వాటిని ప్లాస్టిక్ కవర్ లో కాకుండా ఇంటి నుంచి వాటి కొరకు సంచులు, డబ్బాలను తీసుకు వెళ్లాలన్నారు. ఇంటి వద్ద ఖాళీ ప్రదేశాలు ఉన్నట్లయితే వాటిలో కూరగాయల పంటలు పండించుకోవాలని, తద్వారా ఎరువులు లేని స్వచ్ఛమైన ఆహారాన్ని మనం తీసుకోవడంతో పాటు మన కుటుంబానికి అందించుకోగలమన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే - డ్రై డే కార్యక్రమంలో గ్రామస్థులందరూ భాగస్వాములు కావాలని, వర్షాల కారణంగా ఎక్కడ నీరు నిల్వ కాకుండా తగిన చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పిల్లలు వారు తినే దానికన్నా ఎక్కువగా ఆహారాన్ని తీసుకొని వృదాగా పడేస్తుంటారు, అలా కాకుండా వారు ఎంత వరకు ఆహారాన్ని తీసుకోగలరు తెలుసుకొని అంత మాత్రమే తీసుకునేలా తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లో హెర్బల్, కిచెన్ గార్డెన్ లను పెంచేలా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కరీంనగర్ లో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసెలా మనందరం కృషి చేద్దామని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చివరగా ముగ్గులు మరియు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం ఎదురుగా గల పశు సంవర్ధక శాఖ కార్యాలయాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఓ వరలక్ష్మి, యం పి ఓ కిరణ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ అలేఖ్య, వివిధ శాఖల అధికారులు, ఆశా మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత మహిళపై పోలీసులు దాడి

## - షాద్‌నగర్ సీఐతో పాటు ఐదుగురు సస్పెండ్






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దళిత మహిళను చోరీ కేసులో అరెస్ట్ చేసి, థర్డ్ డిగ్రీ ప్రయోగించడం తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటనపై స్పందించిన పోలీసు ఉన్నతాధికారులు బాధ్యులైన పోలీసులపై చర్యలు చేపట్టారు. దళిత మహిళను పీఎస్‌కు తీసుకెళ్లి కొట్టిన షాద్ నగర్ సీఐ రాంరెడ్డిని హైదరాబాద్ సీపీ అవినాష్ మహంతి సస్పెండ్ చేశారు. మరో ఐదుగురు కానిస్టేబుల్స్ పై సైతం సస్పెన్షన్ వేటు వేశారు. దళిత మహిళ సునీతను పీఎస్ కు తీసుకెళ్లి కొట్టిన ఘటనపై షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి విచారణ జరిపించి, నివేదికను సమర్పించారు. రిపోర్ట్ ఆధారంగా షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ తో పాటు మరో ఐదుగురు కానిస్టేబుల్స్ ను సీపీ అవినాష్ మహంతి సోమవారం నాడు సస్పెండ్ చేశారు. కొందరు పోలీసుల అత్యుత్సాహంతో అమాయకులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. తాజాగా అటువంటి ఘటనే షాద్ నగర్‌లో చోటుచేసుకుంది. బంగారం చోరీ చేసిందన్న ఆరోపణలతో పోలీసులు దళిత మహిళ సునీతను కొట్టిన ఘటన (థర్డ్ డిగ్రీ ప్రయోగించిన) ఘటన వెలుగుచూసింది. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది.

### - భర్త, కుమారుడి ముందే కొట్టిన పోలీసులు

జులై 24న షాద్ నగర్ లోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన సునీత, భీమయ్య దంపతులు చోరీ చేశారంటూ నాగేందర్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సునీత ఆమె భర్త భీమయ్యతోపాటు 13 ఏళ్ల కుమారుడిని పీఎస్ కు తీసుకెళ్లారు. విచారణలో భాగంగా బాధితురాలు సునీత భర్తను వదిలేసిన డిటెక్టివ్ సీఐ రామిరెడ్డి, కానిస్టేబుల్స్ దళిత మహిళను లాఠీలతో తీవ్రంగా కొట్టారు. భర్త, కుమారుడి ముందే విచక్షణా రహితంగా కొట్టారని, మహిళలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పోలీసుల్ని ఉసిగొల్పుతుందా అని విమర్శలు వెల్లువెత్తాయి. బంగారం చోరీ చేసినట్టు ఒప్పుకోవాలని సీఐ, కానిస్టేబుల్స్ కొట్టడంతో బాధిత మహిళ సునీత స్పృహ కోల్పోయింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు విచారణ నిలిపివేసి, ఆమెను ఇంటికి పంపించేశారు. పోలీస్ స్టేషన్‌లో తనకు జరిగిన అన్యాయాన్ని సునీత జరిగిన విషయాన్ని వెల్లడించింది. విషయం ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లగా, విచారణకు ఆదేశించి చర్యలు తీసుకున్నారు.

### - మహిళపై థర్డ్ డిగ్రీ, తీవ్రంగా ఖండించిన కేటీఆర్

దళిత మహిళపై పోలీసుల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. దళిత మహిళపై ఇంత దాష్టీకమా? ఇదేనా ఇందిరమ్మ పాలన? ఇదేనా ప్రజాపాలన? అంటూ పోలీసుల తీరుపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగతనం ఒప్పుకోవాలంటూ థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? మహిళపై ఇంత అమానవీయంగా ప్రవర్తిస్తారా? అని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మండిపడ్డారు.

నిక్కర్ తొడిగి, బూటు కాళ్లతో తన్నటమా, కొడుకు ముందే చిత్ర హింసలా? రక్షించాల్సిన పోలీసులతోనే రక్షణ లేని పరిస్థితి ఉందని ఫైర్ అయ్యారు. ఓ వైపు మహిళలపై అత్యాచారాలు, అవమానాలు జరుగుతుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా ఆడబిడ్డలను అవమానిస్తుంటే మరోవైపు పోలీసులు మాత్రం మేమేమీ తక్కువ కాదన్నట్లు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.

# గత ప్రభుత్వం కేంద్రం నిధులను మళ్లించింది



**అమరావతి (ప్రశ్న న్యూస్)** కలెక్టర్లతో సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం కేంద్రం నిధులను దారిమళ్లించిందని అన్నారు. గృహ నిర్మాణ నిధులను రూ.3,183 కోట్ల మేర మళ్లించిందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణ నిధులు రూ.500 కోట్లు మళ్లించారని వెల్లడించారు. గృహ నిర్మాణం కోసం గత ప్రభుత్వం తన వాటాగా ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ నిధులు రూ.1,603 కోట్లను ఇవ్వలేదని ఆరోపించారు. కేంద్రం రూ.28 కోట్లు జరిమానా కూడా విధించిందని తెలిపారు. ఐదేళ్లలో కేంద్రం నుంచి రూ.8 వేల కోట్ల నిధులు రాకుండా పోయాయని సీఎం చంద్రబాబు ఆవేదన వెలిబుచ్చారు. నిధుల మళ్లింపు, మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం వంటి కారణాలతో ఏపీ నష్టపోయిందని అన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఏసీపీ చర్యలు ఏవి.?

### - నాచారం మల్లాపూర్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా.?
### - పోలీసులకు లెటర్ పెట్టకుండానే జర్నలిస్టులకు తప్పుడు సమాచారం
### - ఇగో కూల్చి వేస్తాం, అదిగో కూల్చి వేస్తాం అంటూ ప్రజలకు తప్పుడు సమాచారం
### - కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవేమో.?

కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి గిరిరాజ్ వెనకాడడం పలు అనుమానాలకు తావిస్తుంది. గతంలో అనేక అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్న ఏసీపి నాచారం, మల్లాపూర్ డివిజన్ పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై కూల్చివేతలకు వెనుకాడడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ రెండు డివిజన్లలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా


ప్రజాప్రశ్న

కార్పొరేటర్ల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలా.?

కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలలో కార్పొరేటర్ హవా

కార్పొరేటర్ల అండదండలు ఉన్నాయా.?



ఏసీపి కాలక్షేపం చేయడం ఎంతవరకు సమంజసం అని ఏమైనా అంటే పోలీసులకు లెటర్ పెట్టాము ప్రొటెక్షన్ ఇస్తే కూల్చివేతలు చేస్తాం అంటూ కాలం గడుపుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాచారం డివిజన్ పరిధిలో ఇందిరా స్కూల్ అక్రమ నిర్మాణం, మల్లాపూర్ డివిజన్ పరిధిలో కస్తూర్బా స్కూల్, సూర్య నగర్ లో అక్రమ నిర్మాణాలు, కమలానగర్ లో అక్రమ నిర్మాణాలు ఇలా ఎక్కడపడితే అక్కడ అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసీపి మాత్రం కూల్చివేతలకు వెనకాడడం వెనక ఆర్థిక వ్యవహారాలు ఉన్నాయ విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఇప్పటికైన జోనల్ కమిషనర్ స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



### నోటీసులు జారీ చేసి కూల్చే కూల్చివేతలకు వెనకడుగు.?

కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ ఏసిపి కూల్చివేతలకు వెనుకాడడం చర్చనీయాంశంగా మారింది. నాచారం, మల్లాపూర్ డివిజన్ పరిధిలో కూల్చివేతలు అంటే ఏసీపి గిరిరాజ్ వెనుకాడడం వెనక ఆర్థిక లావాదేవీలు ఉన్నాయా లేదా భారీ స్థాయిలో లంచాలు తీసుకున్నారా.? ఎందుకు కూల్చివేతలు చేయడం లేదంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి కాప్రా సర్కిల్ పరిధిలో పుట్టగొడుగుల్ల వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

# యువత ముందుకు వస్తే రుణాలతో పాటు వసతులు కల్పిస్తాం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పరిశ్రమలు స్థాపించేందుకు యువత ముందుకు వస్తే రుణాలతో పాటు అన్ని వసతులు కల్పిస్తామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం నాడు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో ఎండపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్ తెలంగాణకే రోల్ మోడల్‌గా ఉండాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో మధిర పట్టణ విస్తరణకు కావాల్సిన బైపాస్ రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. ఇండస్ట్రియల్ పార్క్‌కు రూ.44 కోట్లు కేటాయించామన్నారు. విద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు కేంద్రంగా మధిరను నిలుపుతామన్నారు. గ్రామాల్లో ఉన్నవారు పరిశ్రమల వైపు మళ్లితే ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహమిచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు.

# పవన్ కల్యాణ్ కు మరో కీలక బాధ్యత అప్పగించిన చంద్రబాబు




అమరావతి (ప్రశ్న న్యూస్) డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ కు సీఎం చంద్రబాబు మరో కీలక బాధ్యతను అప్పగించారు. సోమవారం కలెక్టర్ ల సమావేశంలో వివిధ శాఖలపై చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా వచ్చే వంద రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను వ్యవసాయ, ప్రజా పంపిణీ, ఆక్వా, ఫిషరీస్, ఉద్యానవన, అటవీ శాఖల అధికారులు సీఎంకు వివరించారు. అటవీ శాఖపై సమీక్ష సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లో భారీగా చెట్లు పెంచి అటవీ సంపద పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బాధ్యత తీసుకోవాలని సీఎం కోరారు. ఒకేసారి 5నుంచి 10లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా హైదరాబాద్‌లో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అటవీ సంపద పెంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో మనమందరం వనభోజనానికి వెళ్దామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ రంగంపై అధికారులు సీఎం చంద్రబాబుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** పేదప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బియ్యం పక్కదారి పట్టిస్తున్న ముఠా గుట్టురట్టు చేశారు బోయిన్ పల్లి పోలీసులు. విశ్వసనీయ సమాచారంతో ఇన్ స్పెక్టర్ లక్ష్మినారాయణ రెడ్డి ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు బోయిన్ పల్లిలో రేషన్ బియ్యాన్ని సంగారెడ్డికి తరలిస్తున్న వాహనాన్ని గుర్తించారు. 12క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. తూఫాన్ వాహనాన్ని సీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యాన్ని పక్క దారి పట్టిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588